అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ ఉమ్మడి జిల్లా



సోమవారం 26 జూన్ 2023 | 8 పేజీలు

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- స్టడీ గ్యారేజీగా ఉమ్మడి నల్లగొండ జిల్లా
- అందుబాటులోకి ఆధునిక విద్యాబోధనలు
- పేరెంట్స్ కమిటీ పర్యవేక్షణలో విద్యాలయాలు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

విజ్ఞాన ప్రపంచం తలుపులు తెరవడానికి కావలసిన సాధనం విద్య. విద్య విజ్ఞానంతో పాటు ఒక గుర్తింపును ఇస్తుంది. ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. విద్యావంతులతో కూడిన సమాజమే అభివద్ధిపథంలో వేగంగా పయనించగలుగుతుంది. విద్యా వికాసాన్ని సాధించిన సమాజాలు ఇతర రంగాలలోనూ ముందంజలో ఉంటాయి.పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు. ఆ చదువును తమ పిల్లలకు అందించడం కోసం తల్లిదండ్రులు పడరాని పాట్లు పడతారు.. చదువు కోసం ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు. తల్లిదండ్రులు విద్యార్థులను హైదరాబాదు, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల లోని కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు పంపేవారు. అయితే దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే విద్యార్థులు అనాసక్తి చూపించేవారు. కష్టంగా భావించేవారు. తల్లిదండ్రులకు భారంగానే ఉండేది. అయినా కూడా తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో ఎంత కష్టమైనా, దూరమైన, ఎంత ఖర్చైనా విద్యార్థులను చదివించేవారు అయితే ఇదంతా గతం. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విద్యారంగంలో ఎవరు ఊహించిన విధంగా మార్పులు వచ్చాయి.

ఓవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య కు పెద్దపీటను వేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తూ ఉంటే మరోవైపు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు అందుబాటులోకి వచ్చాయి. నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టడీ గ్యారేజ్ కి కేరాఫ్ గా మారింది. విద్యార్థులకు కావలసిన అన్ని కోర్సుల తోపాటు కావలసిన విద్యను అందిస్తూ విద్యార్థుల సమగ్ర అభివద్ధి ధ్యేయంగా జిల్లాలోని విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి. అందుబాటులోకి ఆధునిక వసతులను తీసుకువచ్చి పేరెంట్స్ కమిటీ పర్యవేక్షణలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగర ప్రాంతాలలో ఉన్న కళాశాలలు నల్లగొండ జిల్లాలో అందుబాటులోకి వచ్చి జిల్లాలోని విద్యార్థులకు ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువ ఫీజులకు నాణ్యమైన చదువును అందిస్తున్నాయి. ఈ గణనీయమైనా మార్పు వల్ల అత్యుత్తమ పనితీరు కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యారంగంలో ముందు వరుసలో ఉంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగం బలోపేతం కోసం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, రాగి జావా, మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫామ్, లు ఇలా అన్నింటిలో నాణ్యతకు ప్రాధాన్యతను విద్యార్థులను ముందుకు నడిపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు కూడా పెద్ద చదువులు చదువుకోవాలన్న లక్ష్యంతో ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టింది. ఈ విధానం పై ప్రజలు, విద్యావేత్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య వ్యవస్థ బలపేతానికి ప్రవేశపెట్టిన పథకాల తో నల్లగొండ జిల్లా మెరుగైన విద్యా ప్రమాణాలతో ముందుకు దూసుకు వెళుతుంది. మరోవైపు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు తక్కువ ఫీజులతోనే విద్యార్థులకు విద్యను అందిస్తూ వారిని తీర్చిదిద్దుతున్నారు. ఉమ్మడి జిల్లాలో విద్యను అభ్యసించిన ఎంతోమంది నేడు ప్రజా ప్రతినిధులుగా, మరికొంతమంది సివిల్స్, ఇంజనీర్, వైద్య, తదితర రంగాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తూ రాణిస్తున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా దశదిశలా చాటుతున్నారు.



జిల్లాకు ప్రాధాన్యం....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థ బలపేతానికి మన ఊరు మనబడి - మన బస్తీ మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. ఇందులో జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన స్థానాన్ని ఇచ్చింది. తొలి విడతలోనే నల్లగొండ జిల్లాలో ఉన్న సుమారు 1500 లకు పైగా పాఠశాలలు ఉండగా 517 పాఠశాలలను మన ఊరు మన బడి కింద ఎంపిక చేశారు. ఇందులో అవసరానికి అనుగుణంగా తరగతి గదులు, తాగునీరు ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డ్, డిజిటల్ క్లాసులు అందించనున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎంతో పట్టుదలతో మరింత ముందు చూపుతో అమలు చేస్తున్న విద్యారంగం పథకాలు, కార్యక్రమాలు ఆశించిన ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో, కళాశాలలో అడ్మిషన్లు పెరగటమే ఇందుకు నిదర్శనం. మన ఊరు మనబడి కార్యక్రమం విద్యారంగంలో ఒక సువర్ణ అధ్యాయానికి కారణం అయ్యింది.

02లో...

ప్రభుత్వ పాఠశాలలో...కార్పొరేట్ విద్య

- మెరుగైన ఫలితాలు పది ఫలితాలు
- సూర్యాపేట డీఈఓ అశోక్

నవతెలంగాణ -సూర్యాపేట

జిల్లాలో ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నాం. ప్రధానంగా ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు.10/10 గ్రేడ్లు ఈసారి అధికంగా రావడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతం పెరిగింది. ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.

మిగతా 3లో

మనఊరు- మనబడి పథకం కింద ఎన్ని ఉన్నత పాఠశాలలు.. ప్రాథమిక పాఠశాలలు, యూపీ ఎస్ లను ఎంపిక చేశారు?

జిల్లాలో మొత్తం 986 పాఠశాలలు ఉన్నాయి. వాటిల్లో ఈ ఏడాది మొదటి విడతగా 329 పాఠశాలలు ఎంపిక చేశారు. అందులో ప్రాథమిక పాఠశాలలు 215, హైస్కూళ్లు91, యూపీఎస్లు 23 ఉన్నాయి.

జిల్లాలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు..? అవసరమైన పుస్తకాలు ఎన్ని, 2. ఎన్ని పుస్తకాలు వచ్చాయి?

జిల్లాలో 67266 మంది విద్యార్థులు వున్నారు. 5,79,090 పుస్తకాలు కావాలి. ఇందులో దాదాపుగా 3,66,240 పుస్తకాలు వచ్చాయి. ఈసారి తెలుగు, ఇంగ్లీష్ రెండు కలిపి ప్రచురణ కావడం వల్ల పుస్తకాలు రావడంలో కొంచెం ప్రాసెస్ అవుతుంది.



ఇంగ్లీష్ మీడియం బోధన అమలు చేస్తున్నారా?

జిల్లాలో అన్ని పాఠశాలలో తెలుగుకు అనుసంధానంగా ఇంగ్లీష్ మీడియం బోధనను అమలు చేస్తున్నాం. ప్రధానంగా టెక్ట్స్ బుక్స్ రెండు భాషల్లో ముద్రణ అయింది. ఒకే పుస్తకంలో రెండు భాషలు ఉంటాయి. ఒక పేజీలో తెలుగు మరొక పేజీలో ఆంగ్లంలో ముద్రణ ఉంటుంది.

విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులో లేని ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలేంటి..?.

జిల్లాలో పాఠశాలలు లేని ప్రాంతాల్లో విద్యార్థులకు రవాణా చార్జీలు అందజేస్తాం. అంగవైకల్యంతో ఉన్న వారికి, సహాయకులుగా వచ్చే వారికి కూడా చార్జీలను ప్రభుత్వం ద్వారా అందజేస్తున్నాం. అదేవిధంగా అంగవైకల్యం ఉన్న విద్యార్థినులకు స్కాలర్ షిప్స్ ఇస్తున్నాం.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారా..?

జిల్లాలో అన్ని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు పుస్తకాలతో పాటు యూనిఫామ్లను కూడా ఉచితంగా అందజేస్తున్నాం.

విద్యార్థులకు బోధనలో తీసుకుంటున్న చర్యలేంటి..?

జిల్లాలో విద్యార్థులకు బోధన విషయంలో సామర్థ్యం పెంపు కోసం ఉపాధ్యాయులకు వత్యంతర శిక్షణ ఇస్తున్నాం.

కంప్యూటర్ విద్యను అందిస్తున్నారా?

మన ఊరు మన బడిలో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రోత్సహిస్తున్నాం. దీనిని అమలు చేస్తున్నాం.

పాఠశాలలో సౌకర్యాల కల్పనకు తీసుకుంటున్న చర్యలేంటి..?

ప్రతి పాఠశాలలో మూడు అంశాలను అమలు చేస్తున్నాం. వాటిల్లో ఒకటి పాఠశాలో నీటిసదుపాయం ఉండాలి. రెండవది మరుగుదొడ్లు, మూడవది ప్రహరి తప్పనిసరిగా ఉండాలి. ఈ మూడు అంశాలు ప్రతి పాఠశాలలో ఉండాలనేది. ప్రభుత్వఉద్దేశం.దీనిని అమలు చేస్తున్నాం.

ఉపాధ్యాయుల కొరత ఉన్నదా?

జిల్లాలో కొన్ని పాఠశాలలో కొరత ఉన్నది. ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం.

బడిబాటలో చేర్పించిన విద్యార్థులు ఎంత మంది..?

ఈసారి ప్రజల్లో మార్పు వచ్చింది. ఇందుకు గాను బడి బాటలో దాదాపు గా 1627 మంది విద్యార్థులు చేరారు.

సిబ్బంది కొరత ఉందా...?

ఉన్నది...కానీ స్కావెంజర్లను నియమిస్తే బాగుంటుంది.మున్సిపాలిటీలు , గ్రామ పంచాయితీలు సిబ్బంది కొరత వల్ల చెయ్యలేక పోతున్నారు.

విద్యా వాలెంటీర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చారా..?

ఇంకా ఇవ్వ లేదు.

విద్యార్థుల చేరికలు ఎలా ఉన్నాయి..?

ఈ ఏడాది అధికశాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. తల్లిదండ్రులలో మార్పు వచ్చింది. అందుకే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగింది.

విద్యారంగంలో విప్లవాత్మకమార్పులు

మొదటిపేజీ తరువాయి...

కోట్ల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసేలా విలువైన, నాణ్యమైన, మానవ వనరులను తయారుచేసే ఒక మహా యజ్ఞాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారు. దాంతో ప్రభుత్వం విద్యాలయాల రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. విద్యార్థులు ఉపాధ్యాయులకు అవసరమయ్యే వసతులు అన్ని చాలా పగడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తున్నారు. చదువులు చెప్పడం లో టీచర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పాఠం నేర్చుకోవడంలోనూ విద్యార్థులు ఎక్కడ తడబడకుండా ఉండాలనే ఆకాంక్షతో విద్యావ్యవస్థను బలోపేతం చేసింది. సర్కారు బడులలో సకల సౌకర్యాలు ఉండేలా తీర్చిదిద్దుతున్నారు. వసతులు సరిగ్గా ఉండటం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, మధ్యాహ్నం భోజనం, ఉచిత పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, అందిస్తున్నారు. పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల వదిలి ప్రభుత్వ పాఠశాల వైపు పిల్లలను జాయిన్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో తీసుకున్న విధానాపరమైన నిర్ణయాల ఓ కారణం అయితే మరోపక్క ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. జిల్లాలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు జిల్లాలో చోటు చేసుకున్నాయి. దీంతో విద్యార్థులు సొంత జిల్లాలోనే చదువుకొని రాష్ట్ర, జాతీయస్థాయి ర్యాంకులను సాధిస్తూ జిల్లా ఖ్యాతిని చాటుతున్నారు.

గురుకులాలతో బలోపేతం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులా ఏర్పాటులోనూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తగిన ప్రాధాన్యతను ఇచ్చింది. 12 ఎస్సీ గురుకులాలు కొత్తగా ఏర్పాటు చేయగా వాటిలో 7500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అదేవిధంగా 15 బీసీ గురుకులాలో 8461 మంది విద్యార్థులు 13 ఎస్టి గురుకులాలలో 8000 మందిగా విద్యార్థులు, 6 మైనార్టీ గురుకుల పాఠశాలలు, 6 మైనార్టీ గురుకుల కళాశాలలో 2829 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కార్పొరేట్ కు దీటుగా గురుకులాలు నిలిచాయి. ఎంసెట్ ఐఐటి, నీట్ దేశ విదేశీ ప్రతిష్టాత్మక కోర్సులలో అడ్మిషన్లు పొందడం నాణ్యమైన విద్యకు నిదర్శనం. తెలంగాణ రెసిడెన్షియల్ ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు అంతర్జాతీయ క్రీడలలో పథకాలను సాధిస్తున్నారు. జిల్లా ఖ్యాతిని దశ దిశలా చాటుతున్నారు. నెలలో నాలుగు సార్లు చికెన్, రెండుసార్లు మటన్ తో కూడిన పోషక ఆహారాన్ని విద్యార్థులకు అందించడం తెలంగాణ గురుకుల పాఠశాల ప్రత్యేకత. అంతేకాదు హెల్త్ సూపర్వైజర్లతో విద్యార్థులకు ఆరోగ్యాన్ని 24 గంటల పాటు పర్యవేక్షణ చేస్తారు. కేసీఆర్ మొదలుపెట్టిన విద్యా విప్లవం రెసిడెన్షియల్ విద్య సంస్థల రూపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోను అద్భుతాలు సష్టిస్తోంది.

ఉమ్మడి జిల్లాలో రెండు మెడికల్ కళాశాలలు...

వైద్య విద్యకు ప్రాధాన్యతను ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రతి ఒక్క జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలని భావించారు. అందులో భాగంగానే నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు సూర్యాపేటలోను మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేశారు. మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య విద్యను చేరువ చేస్తూ వైద్య సేవలను మరింత విస్తరించినందుకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుంది. మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. గతంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన విద్యార్థులు ఎంసెట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించినప్పటికీ ఇతర జిల్లాలకు వెళ్లి చదవాల్సిన పరిస్థితి వచ్చేది.నేడు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లయితే సొంత జిల్లాలోనే చదువుకునే వెసులుబాటు ఉంది. 2018లో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీలో 42 ఎకరాలలో 275 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. కాగా పనులు కొనసాగుతూ ఉన్నాయి. ఈ మెడికల్ కళాశాల వల్ల గ్రామీణ పేద ప్రజలకు స్పెషలిస్ట్ల సేవలు అందుబాటులోకి వచ్చాయి.

జిల్లాకు వచ్చిన ర్యాంకులు...

ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్, అడ్వాన్స్ నీడ్స్ తదితర పరీక్షలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ర్యాంకులను సాధించి ఉమ్మడి నల్లగొండ జిల్లా సత్తాను చాటారు. జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక విద్యార్థులు 10 జిపిఏ ర్యాంకులు సాధించగా ఇంటర్మీడియట్లో 980 కి పైగా మార్కులు సాధించారు.



మోత్కూరు గురుకుల పాఠశాల ఫుడ్ పాయిజన్ ఘటనపై...

అఖిలపక్షం, విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన

- తల్లిదండ్రులకు ఎందుకు చెప్పలేదని నిలదీత
- కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఐదు గంటలు నిరసన

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై తల్లిదండ్రులకు చెప్పకుండా గోప్యంగా ఉంచడం, అధికారుల నిర్లక్ష్య వైఖర్ని నిరసిస్తూ అఖిలపక్షం, విద్యార్థి సంఘాల నాయకులు ఆదివారం పాఠశాలలో ఆందోళన చేశారు. అఖిలపక్షం, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలను సందర్శించి ఫుడ్ పాయిజన్ అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు వండిన పంటను పరిశీలించారు. విద్యార్థులతో చపాతీలు చేయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట సరుకులు పరిశీలి ంచగా కంది పప్పు పురుగులు పట్టి ఉండలు కట్టి ఉంది.మిగతా సరుకులు కూడా నాణ్యతగా లేవు. కోడిగుడ్లు చిన్న సైజులో ఉన్నాయి.180 మంది విద్యార్థులకు రెండున్నర కిలోల కంది పప్పు వండగా, అర కిలో పెరుగునే అందరికి సరిపుచ్చారు. విద్యార్థులకు బెంచీలు, పడుకోవడానికి బెడ్లు లేక నేల పైనే కూర్చు కుంటున్నారని, పడుకుంటున్నారని తెలిపారు. ఫుడ్ పాయిజన్ తో 34 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనా తల్లిదండ్రులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని, ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని నిలదీశారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టాలని, నాణ్యత లేని సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ల కాంట్రాక్ట్లు రద్దు చేయాలని, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ వచ్చి సమాధానం చెప్పాలని నాయకులు సుమారు ఐదు గంటలు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ రజిని పాఠశాలకు వచ్చి నాయ కులతో సమావేశమయ్యారు.ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, మీరు పాఠశాలను సందర్శించిన తర్వాత కూడా అదే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, చికెన్, మటన్ పూర్తిగా పెట్టడం లేదని, నాణ్యత లేని సరుకులు సరఫరా చేస్తున్నా కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నాయకులు ఆమెను నిలదీశారు. విద్యార్థులకు వండకుండా రోజుకు 15 కిలోల కంది పప్పు మాయం చేస్తున్నారని, నెలకు సుమారు మూడున్నర క్వింటాళ్ల పప్పు ఎవరికి వెళుతుందని, కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై విద్యార్థుల పొట్ట కొడుతూ రూ.లక్షల కమిషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. గడువు తీరిన బిస్కెట్లు ఇస్తున్నారని, ఒక్క గుడ్డునే ఇద్దరికి ఇస్తున్నారని తెలిపారు. బోరు నీళ్లతో వంట చేస్తున్నారని, అవే నీళ్లు విద్యార్థులు తాగుతున్నారని, ఫ్యూరీఫైడ్ మంచినీళ్లు అందించడం లేదన్నారు. సరుకుల సరఫరా కాంట్రాక్ట్లు రద్దు చేయాలని,



విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్సీవోకు వినతిపత్రం అందజేశారు.ఫుడ్ పాయిజన్తో అస్వస్థతకు గురైన విద్యార్థు లంతా ఆరోగ్యంగా ఉండటంతో తల్లిదండ్రుల కు చెప్పలేదని, ఘటనపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపామని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఆర్సీవో రజిని తెలిపారు.సరుకుల సరఫరా కాంట్రాక్ట్ రద్దు తన పరిధిలోని విషయం కాదని, కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం, విద్యార్థి సంఘాల నాయకులు అవిశెట్టి అవిలి మల్లు, బయ్యని రాజు, పల్రెపాటి యుగంధర్, గడ్డం నర్సింహ, గూడెపు నాగరాజు, అన్నెపు వెంకట్, మందుల సురేష్, బుర్రు. అనిల్ కుమార్, బందెల రవి, పుల్కరం మల్లేష్, సజ్జనం మనోహర్, ఉప్పల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా కోర్సులకు డిమాండ్ ఎక్కువ

● తొందరగా ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ఇంటర్ పూర్తైై ఏ కోర్సులు చేయాలో తెలియక తికమక పడుతున్న విద్యార్థులకి డిప్లొమా కోర్సులు సూపర్ అని చెప్పవచ్చు. అంతేకాక కొంతమంది తక్కువ విద్యార్హతతో ఉద్యోగం సంపాదించాలనుకుంటే ఈ డిప్లొమా కోర్సులు బెస్ట్ అని చెప్పవచ్చు. ఇక తొందరగా జాబ్ చేయాలనుకుంటున్న వ్యక్తులకి కూడా ఈ కోర్సులు ఉత్తమమైనవని చెప్పవచ్చు. ఈ డిప్లొమా కోర్సులు చేసిన తర్వాత కోరుకున్న ఉద్యోగాన్ని పొందవచ్చు. మంచి జీతంతో జీవితంలో సెటిల్ కావొచ్చు. ఆ కోర్సులేంటో ఈ రోజు తెలుసుకుందాం.

ఇండియాలో అత్యంత ప్రమాదకరమైన ఉద్యోగాలు ఇవే.. అయినప్పటికీ అత్యధిక డిమాండ్..!




1. డి ఫార్మసీ

మీరు వైద్య రంగంలో కెరీర్ చేయాలనుకుంటే మీరు డి ఫార్మా చేయవచ్చు. ఈ కోర్సు చేసిన తర్వాత సొంత మెడికల్ స్టోర్ ఓపెన్ చేసుకోవచ్చు. ఇది కాకుండా మెడికల్ రిప్రజెంటేటివ్‌గా కూడా పని చేయవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన..!



2. హోటల్ మేనేజ్‌మెంట్

ఇంటర్ పాసైన తర్వాత వెంటనే హోటల్ పరిశ్రమలో వత్తిని చేపట్టవచ్చు. ఇందుకోసం హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా పొందాలి. ఇందులో చేరితే చిన్న వయసులోనే మంచి జీతంతో ఉద్యోగం పొందవచ్చు.



3. కంప్యూటర్ సైన్స్

నేటి కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే ఉద్యోగం రావడం చాలా కష్టం. దీనిపై పట్టు సాధిస్తే మంచి జాబ్ లైన్‌లో ఉంటుంది. అందుకే కంప్యూటర్ సైన్స్‌లో డిప్లొమా తీసుకోవచ్చు.

4. యానిమేషన్ ,మల్టీమీడియా

యానిమేషన్,మల్టీమీడియా ద్వారా మంచి డబ్బు సంపాదించవచ్చు. దీంతో పాటు కెరీర్‌ను గ్రాఫిక్ డిజైనర్‌గా రూ పొందించుకోవచ్చు.

5. పాలిటెక్నిక్,ఐటీఐ

పాలిటెక్నిక్, ఐటీఐ చేయడానికి ఇంటర్ పాస్ కావాల్సిన అవసరం లేదు. 10వ తరగతి ఆధారంగా ఈ కోర్సులో చేరవచ్చు. దీనివల్ల తక్కువ సమయంలో మంచి ఉద్యోగం పొందవచ్చు.

6. నర్సింగ్

బాలికలకు ఇది చాలా మంచి ఎంపికని చెప్పవచ్చు. నర్సింగ్‌లో డిప్లొమా చేయడం వల్ల ఏదైనా ఆసుపత్రిలో సులభంగా ఉద్యోగం పొందవచ్చు.


7. ఇంటీరియర్ డిజైనింగ్ ఆర్ట్

డిజైనింగ్ అంటే ఇష్టపడే విద్యార్థులు ఇంటీరియర్ డిజైనర్‌గా కెరీర్‌ను రూపొందించుకోవచ్చు. ఈ రంగంలో పని చేయడం చాలా సరదాగా ఉంటుంది. ఆదాయం కూడా చాలా బాగుంటుంది.

ఇంటర్‌లో రోబోటిక్స్ సహా 9 కొత్త కోర్సులు







నవతెలంగాణ-నల్లగొండడెస్క్

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు టెక్నాలజీ కోర్సులపై ఫోకస్ పెట్టింది. విద్యార్థులకు కొత్త కోర్సులు రాబోతున్నాయి. అవేంటో... పూర్తి వివరాల్ని అర్థమయ్యేలా తెలుసుకుందాం.టెన్త్ అవ్వగానే ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ ఇలా రొటీన్ కోర్సులు కాకుండా... ఇప్పుడున్న అవసరాలకు తగ్గట్టుగా ఉండే కోర్సులు చె య్యాలను కుంటున్నారా... ఐతే... తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు తీసుకున్న నిర్ణయం తెలుసుకుంటే మంచిది. భవిష్యత్తు మొత్తం టెక్నాలజీ కోర్సులదే అని మనం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పని లేదు. ఇప్పటికే అలాంటి కోర్సులకు డిమాండ్ బాగా ఉంది. దీన్ని దష్టిలో పెట్టుకొని... టెక్నాలజీపై స్టూడెంట్స్‌కి నాలెడ్జ్ పెంచేందుకు ఇంటర్ బోర్డు... కొన్ని షార్ట్ టెర్మ్ కోర్సులను ప్రవేశపెట్టబోతోంది. ఇవి మొత్తం 9 కోర్సులు ఉన్నాయి. వీటిని వేసవి సెలవులు అయిపోయాక.. 2021-22 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయబోతోంది. వీటికి సంబంధించి ఆల్రెడీ సిలబస్ రెడీ చేసేసింది.ఈ కోర్సుల సిలబస్‌ను... జనవర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్లకు ఇస్తుంది. వారు దీన్ని మొత్తం పరిశీలిస్తారు. ఎలా ఉందో చూస్తారు. ఏమైనా మార్పులు చేయాలంటే చెయ్యమని చెబుతారు. వేసవి సెలవుల సమయంలో... ఈ మార్పులు జరిగిపోతాయి. సరిగ్గా కాలేజీలు తెరవగానే... కొత్త కోర్సులు పలకరిస్తాయి. అయితే ఇవి సంవత్సరమంతా చదివే కోర్సులు కావు. కొంతకాలమే ఉంటాయి. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులకు టెక్నాలజీపై అవగాహన పెరుగుతుంది. ఉద్యోగాలు పొందేందుకు వీలవుతుంది. స్వల్పకాలిక కోర్సు నచ్చితే... అప్పుడు పూర్తి స్థాయిలో అదే కోర్సును చదివి... అందులోనే ఉపాధి అవకాశాలు వెతుక్కోవచ్చు. అదే ఇంటర్ బోర్డు ఆలోచన.

కొత్త కోర్సుల లిస్టు

1 . కృత్రిమ మేధ)
2. మెషిన్ లెర్నింగ్
3. రోబోటిక్స్
4. బ్లాక్‌చైన్ టెక్నాలజీ
5. ఆగ్‌మెంటెడ్ రియాలిటీ
6. కోడింగ్
7. ఎంబెడ్ సిస్టమ్
8. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్
9. ఇండస్ట్రియల్ ఆటోమేషన్

చూశారుగా వీటిలో నచ్చిన కోర్సును మీరు చదువుకోవచ్చు. కచ్చితంగా కెరీర్‌కి ఇవి ఉపయోగపడతాయని అంటున్నారు. ఒక్కో కోర్సు 3 నెలల నుంచి 9 నెలల దాకా ఉంటుంది. కోర్సుల్లో 60 శాతం ప్రాక్టికల్స్, 40 శాతం థియరీ ఉంటుంది. ఫీజు తక్కువగానే తీసుకుంటారని అధికారులు తెలిపారు. ఇంటర్ విద్యార్థులు ఏ గ్రూపు చదువుతున్నా... అదనంగా ఈ కోర్సులు కూడా చేయవచ్చని తెలిపారు. ముందుగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో వీటిని ప్రవేశపెడతారు. ముమ్ముందు ఇవే కోర్సులు పూర్తి స్థాయి కోర్సులుగా మారనున్నాయి. ప్రస్తుతం ఒకేషనల్‌లో 40 రకాల కోర్సులను చెబుతున్నారు.ఈ 9 కోర్సులూ విద్యార్థులకు తెలిసి ఉండాలని... టెక్నాలజీ కంపెనీలు కోరుతున్నాయి. టెక్నికల్‌గా మన దేశ విద్యార్థులు మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందంటున్నారు. ఈ కోర్సులకు ఫీజులు తక్కువే కాబట్టి... పేద విద్యార్థులు కూడా వీటిని నేర్చుకొని... భవిష్యత్తుల్లో మంచి ఉద్యోగాలు పొందేందుకు వీలవ్వనుంది.

నవతెలంగాణ

ఎంజీ యూనివర్శిటీలో విరబూస్తున్న విద్యా కుసుమాలు

- క్రీడల్లో దేశానికే తలమానికం
- సమాజసేవలో సాటి లేరు..
- హరితం జిల్లాకే తలమానికం
- ప్రతి విద్యార్థికి రూ.2 లక్షల బీమా సౌకర్యం
- ఎంజీయూ ఉపకులపతి డాక్టర్ చొల్లేటి గోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సమసమాజ స్థాపన ధ్యేయంగా..నవ సమాజ నిర్మాణమే. లక్ష్యంగా. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యా ఫలాలు అందిస్తుంది. నార్కట్ పల్లి -నల్లగొండ రహదారి ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో 241 ఎకరాల్లో 2007వ సంవత్సరం సెప్టెంబర్ 4న ప్రారంభమై 250 కోట్లతో నిర్మితమైన . 23 రకాల కోర్సులతో, 18 డిపార్ట్మెంట్ లతో. 2400 మంది విద్యార్థులతో పరిడవిల్లుతోంది. ప్రకతి తొడిగిన మణిహారం లా. 200 ఎకరాల్లో హరితహారం జిల్లాకే తలమానికంగా నిలుస్తుంది ప్రవేశ దరఖాస్తు మొదలుకొని ప్రామాణిక పత్రాలు అందజేసే ప్రక్రియ దేశం లోనే పూర్తిస్థాయిలో డిజిటల్ ఆన్లైన్ ప్రక్రియను నిర్వహిస్తు విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి రెండు లక్షల ఉచిత భీమా అందిస్తున్న ఏకైక విశ్వవిద్యాలయం ఇదే. ఇటీవలే యూనివర్సిటీ సందర్శించిన నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) బందం చే 2.65 సి జి పి ఎ తో బిం గ్రేడ్‌తో గుర్తింపు పొందింది . నవ తెలంగాణ ప్రత్యేక విద్యాసంచిక వెలబడుతున్న తరుణంలో విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డాక్టర్ చొ ల్లేటి గోపాల్ రెడ్డితో ముఖాముఖి.

మహాత్మా గాంధీవిశ్వవిద్యాలయం స్థాపన, ప్రస్తుత పరిస్థితులు పై వివరించండి.?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007 సెప్టెంబర్ 4న అలనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిచే 241 ఎకరాల్లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంకు అంకురార్పణ జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఎక్కువగా దారిద్ర రేఖకు దిగువనున్న గ్రామీణ విద్యార్థులు. విశ్వవిద్యాలయంలో నమోదు చేసుకున్నారు. నార్కట్‌పల్లి మధ్య జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న 241 ఎకరాల పచ్చని క్యాంపస్‌లో , నల్గొండ. 6 ఫ్యాకల్టీలు , 18లో మొత్తం 21 అధ్యయన కార్యక్రమాలు విశ్వవిద్యాలయం 4 క్యాంపస్ కళాశాలల్లో గరిష్టంగా విభాగాలు అందించబడుతున్నాయి. సుమారు 2400 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. వీటిలో, 02 ప్రోగ్రామ్‌లు 5 సంవత్సరాలు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లు, ఒకటి ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో , మరొకటి వ్యాపారంలో నిర్వహణ, 3 సంవత్సరాల ముగింపులో నిష్క్రమణ ఎంపికతో. పీహెచ్ డి కార్యక్రమాలు కూడా ఉన్నాయి. 2022-2023 విద్యా సంవత్సరం నుండి యోగాలో సర్టిఫికేట్ ప్రోగ్రామ్ కూడా ప్రవేశపెట్టబడింది. యూనివర్సిటీ యు జి సి నుండి 2(ఎఫ్) మరియు 12(బి) హోదాను పొందింది. నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) బందం చే 2.65 సి జి పి ఎ తో బిం గ్రేడ్‌తో గుర్తింపు పొందింది . అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) నుండి అమలులోకి వచ్చే రెండవ అక్రిడిటేషన్ చక్రంలో5 సంవత్సరాల కాలానికి 10.06.2023.విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్ కారణం మరియు ప్రమోషన్‌కు కట్టుబడి ఉంది.

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యారంగంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటున్నాయి?

2007లో విశ్వవిద్యాలయం ప్రారంభమయ్యే నాటికి ఆరు కోర్సులు ఉన్నాయి. విశ్వవిద్యాలయం అందించే పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్‌లు బీ ఎం.ఏ (అప్లైడ్ ఎకనామిక్స్), ఎం.ఏ (ఇంగ్లీష్), ఎం ఎఫ్ సి, ఎం ఎస్ సి. (గణితం), ఎంబీఏ , ఎంసీఏ. 2013 సంవత్సరంలో, యూజీ లో మూడు శాఖలతో ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించబడింది., బి.టెక్. (సి ఎస్ ఈ), బిటెక్. (ఈ సి ఈ) , బిటెక్. (ఈ ఈ ఈ).తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త పి.జి. కోర్సులు ప్రవేశ పెట్టడం జరిగింది. వీటితో పాటు 1. ఎంఏ చరిత్ర, పర్యాటకం 2. ఎంఏ తెలుగు3. ఎం ఎస్ సి. వక్షశాస్త్రం 4. ఎంఏ. (మనస్తత్వ శాస్త్రం) 5. బి. టెక్‌లో అదనపు విభాగం. (సిఎస్‌సి).

సాంకేతిక పరిజ్ఞానం లో జరిగిన మార్పు విధానంఏమిటి ?

విద్యార్థి అడ్మిషన్ పొందిన దగ్గర నుంచి.ఆన్‌లైన్ వాల్యుయేషన్‌తో సహా ఎగ్జామినేషన్ బ్రాంచ్ పూర్తిగా ఆటోమేటెడ్ , యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (యుఎంఎస్) అమలు చేస్తున్నాం. నేషనల్ అకడమిక్ డిపాజిటరీలో విద్యార్థుల విద్యా రికార్డులను అప్‌లోడ్ చేయడం, ప్రామాణిక పత్రాలను సైతం ఆన్లైన్ ద్వారా పొందే విధంగా సాంకేతిక మార్పులు తీసుకొచ్చాం. (ఎన్ఏడి) డిజి-లాకర్ ద్వారా అమలు చేయబడుతుంది.

ఎంజి యూనివర్సిటీ కి హరిత మిత్ర అవార్డు రావడానికి ప్రధాన కారణాలు వివరించండి

విశ్వవిద్యాలయం మొత్తం విస్తీర్ణం 241 ఎకరాలు కాగ అందులో 200 ఎకరాలు హరితహారం మొక్కలు నాటేందుకు ఉపయోగించాం. క్యాంపస్ లో 20 ఎకరాలు మామిడి తోట , 11 ఎకరాలు జామ తోట, ఆరు ఎకరాల్లో బత్తాయి, అల్ల నేరేడు చెట్లు, తో పాటు 25 వేల వేప చెట్లను పెంచుతున్నాము. లక్ష 50 వేల పైగా మొక్కలతో హరిత యూనివర్సిటీగా పేరు పొందగలిగాం. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ సహకారంతో (టీఎస్ సిహెచ్ ఈ.) రాష్ట్ర ప్రభుత్వం హరిత మిత్ర అవార్డును ప్రదానం చేసింది. 2017 సంవత్సరం 15లక్షల నగదు ప్రోత్సాహకం పొందాము.

సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతులను రూపుమాపేందుకు ఎంజి యూనివర్సిటీ చేస్తున్న కషి ఏమిటి.?

విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విభాగము చురుకుగా పనిచేస్తుంది. యూనివర్సిటీ పరిధిలో 16,300 మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా పనిచేస్తున్నారు. వీరు ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా వారం రోజులపాటు గ్రామాల్లో ఉంటూ ఆయా గ్రామాల్లో ఎయిడ్స్ పై అవగాహన, క్షయ నిర్మూలన బాల్యవివాహాలు, విద్యా ప్రాముఖ్యత బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన , సమాజంలో ఆడపిల్లల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడంతోపాటు విపత్కార పరిస్థితుల్లో సేవలు అందించడం, 2014-15 సంవత్సరానికి భారతదేశం ప్రతిష్టాత్మకమైన ఎన్ ఎస్ ఎస్ ఇందిరాగాంధీ అవార్డును అందుకుంది.

విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంక్షేమం కోసం చేస్తున్న కృషి ఏమిటి?

విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి రెండు లక్షల రూపాయల బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నాం. విద్యార్థుల శారీరక మానసిక ప్రశాంతత కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీ పరిధిలో యోగా తరగతులు నిర్వహించడం, సాయంత్రం వేళల్లో ప్రతిరోజు 100 గ్రాముల బలవర్ధకమైన అల్పాహారం అందించడం. యూనివర్సిటీలో దాతల సహకారంతో ప్రతి విద్యార్థికి ప్యూరిఫైడ్ ఫిల్టర్ చేసిన రక్షితనీటిని అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, లక్షన్నర పుస్తకాలుగల అతిపెద్ద గ్రంథాలయం అందుబాటులో ఉండడం, పోటీ పరీక్షల లో రాణించే విధంగా కాంపిటేటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచాము. ప్రత్యేకంగా శిక్షణ శిబిరం ఏర్పాటు చేశాం. 24 గంటల ఉచిత వైద్య సదుపాయం , నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో అంబులెన్స్ సౌకర్యం కల్పించడం సైతం చేశాం. సోలార్ పలకలు ఏర్పాటు చేసి విద్యుత్ రంగంలో సైతం కరెంటు ఉత్పత్తిని చేస్తున్నాం. తద్వారా యూనివర్సిటీకి విద్యుత్ వినియోగం.కరెంటు బిల్లు తగ్గించుకుంటున్నాం. జాబ్ మేళా , క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు లా ద్వార విద్యార్థులకు ఉద్యోగాలు చేస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇస్తున్నాం..పరిశ్రమలు అవగాహన ఒప్పందాల ద్వారా లక్షల రూపాయల నిధులు సమకూర్చుకొని ల్యాబ్‌లను ఆధునీకరించు కోవటం, శిక్షణ , నియామకాలు ఇవ్వటం జరుగుతున్నది.



పేద విద్యార్థుల ఆశాజ్యోతి 'ఎంవీఎన్' విజ్ఞానకేంద్రం

- పోటీ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ
- అందుబాటులోకి మెటీరియల్, బుక్స్
- ఉచిత భోజన సదుపాయం
- సకల సేవలకు కేరాఫ్‌గా ఎంవీఎన్ విజ్ఞానకేంద్రం

నేడు పేద విద్యార్థులు చదువుకునేందుకు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. తాను అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు ఎదురయ్యే సమస్యలు ఎన్నో..పేదరికంలో ఉన్న తమ గోడును పట్టించుకునే వారు లేక.. లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో అర్థం కాక తాము ఎంచుకున్న లక్ష్యాన్ని వదులుకోలేక.. గమ్యాన్ని చేరే దారి తెలియక కన్నీళ్లను పెట్టుకునే వాళ్ళు ఎందరో.. ఎక్కడో ఒకచోట నిత్యం మన కళ్ళ ముందు కనిపిస్తూనే ఉంటారు. సర్కారు కొలువులకు ప్రకటనలు వస్తూ ఉన్నాయి. పోటిని తట్టుకోవడానికి యువత శిక్షణ కేంద్రాల వైపు పరిగెడుతోంది. శిక్షణ కేంద్రాల్లో ఫీజులు భరించలేక పేదింటి బిడ్డలు గోస పడుతున్నారు. ఫ్రీ కోచింగ్, స్టడీ మెటీరియల్, ఉచిత భోజనం, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఇంత కన్నా ఏం కావాలి. సకల వసతులు ఉంటే ఏ టెన్షన్ లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావచ్చు. అలాంటి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు బాసటగా నిలిచింది తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట నర్సింహారెడ్డి విజ్ఞాన కేంద్రం (ఎంవీఎన్). గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ లక్ష్యాన్ని చేరేలా చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలకు కేరాఫ్ గా ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్ర నిలిచింది. పేదల పాలిట ఆశాజ్యోతి గా ప్రశంసలను పొందుతుంది. గ్రామీణ యువతకు మానుముల ప్రాంతాల్లో చదువుతున్న యువతకు పైసా ఖర్చు లేకుండా పూర్తిగా ఉచితంగా కోచింగ్ ఇస్తుంది. వారికి కొండంత అండగా నిలుస్తూ విజయం వైపు నడిపిస్తుంది. అనుభవజ్ఞులైన ఆధ్యాపకులతో శిక్షణ ఇవ్వడంతో పాటు అందుకు కావలసిన మెటీరియల్‌ను, లైబ్రరీ బుక్స్ ను అందించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఇచ్చే కోచింగ్ తో పాటు నోటిఫికేషన్ రాకముందుకు ఫౌండేషన్ కోర్సులు కూడా అందిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలకు ఉమ్మడి జిల్లా ప్రజలు ప్రసంశలు కురిపిస్తున్నారు. ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం తమకు జీవితాన్ని ఇస్తుందని విద్యార్థులు పేర్కొంటున్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే తమకు ఎంతో ఆసరా అయ్యిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సకల వసతులతో బోధనా సిబ్బందితో ఈ విజ్ఞాన కేంద్రం నిరుద్యోగ యువత కల్ప వక్షంగా మారి ఎంతో మందిని విజయతీరాలకు చేర్చుతోంది.

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కంప్యూటర్ శిక్షణతో మొదలు..

మల్లు వెంకట నరసింహారెడ్డి పేరుతో విజ్ఞాన కేంద్రం ఏర్పాటయింది. మొదటిసారిగా 2011 డిసెంబర్ 5న అప్పటి జిల్లా కలెక్టర్ ముక్తేశ్వరరావు కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ను ఈ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు సుమారు 18 వేల మందికి పైగా విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులో శిక్షణను అందించారు. ఎంవీఎన్ సంస్థ సభ్యులుగా ఉన్న నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు స్వరాజ్యం తదితర దాతల సహకారంతో సంస్థ నిర్వహణ కొనసాగుతోంది. దీనికి కన్వీనర్ గా ఎన్జి కాలేజీలో 2012వ సంవత్సరం మార్చ్ లో ఉద్యోగ విరమణ పొందిన డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య వ్యవహరిస్తున్నారు. కార్యనిర్వాహన కార్యదర్శిగా పీ. నర్సిరెడ్డి , గ్రంథాలయ ఇన్చార్జ్ గా పి. యాదగిరి, కే. నర్సయ్య, కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులుగా పి.శంకర్ కరాటే శిక్షకులు కల్లూరి నాగేష్ లు సమన్వయంగా పనిచేస్తూ ఈ కేంద్రాన్ని ముందుకు తీసుకు వెళ్తూ ఎందరో జీవితాలలో వెలుగులు నింపుతున్నారు. విజ్ఞాన కేంద్రం స్థాపించిన కొద్ది రోజుల్లోనే ప్రత్యేక గ్రంథాలయం, రీడింగ్ రూమ్, క్లాస్ రూమ్స్ అందుకు అనుగుణంగా కుర్చీలు, టేబుల్స్ విజ్ఞాన కేంద్రం సమకూర్చింది. 2013 సంవత్సరంలో గ్రూప్స్ 2, 3, 4 అదేవిధంగా వీఆర్వో, వీఆర్ఏ, పోలీస్, ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్ట్ లకు ఈ కేంద్రం శిక్షణా తరగతులు నిర్వహించింది. 1200 మంది పైగా విద్యార్థులతో నిత్యం విజ్ఞాన కేంద్రం అంకిత భావం, క్రమశిక్షణతో మంచి ఫలితాలను సాధించి ఉద్యోగాలను పొందారు.

ప్రత్యేక గ్రంథాలయం..

2014 జూలై 14 గ్రంథాలయాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలన్నీ ఇక్కడ లభిస్తాయి. పోటీ పరీక్షలకు సంబంధించి ఎప్పటికప్పుడు మార్కెట్లో విడుదలైన పుస్తకాలని అందుబాటులో ఉంచుతున్నారు. నిత్యం 15 పత్రికలు వస్తున్నాయి. దినపత్రికలలో వచ్చిన బిట్స్ పేపర్స్ ను బుక్లెట్స్ గా మార్చి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేస్తున్నారు. ప్రస్తుత అదనపు కలెక్టర్ భాస్కరరావు చేతుల మీదుగా ఉచిత పుస్తకాలను పంపిణీ చేశారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 వరకు శిక్షణ కొనసాగుతుంది. గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4, వీఆర్వో, ఎస్సై,కానిస్టేబుల్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్, కరాటే, టైలరింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు.




ఉచితంగా వైద్యం ... కోవిడ్ లో ఐసోలేషన్ ఏర్పాటు

విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణతో పాటు పేదల సేవా కార్యక్రమాలకు కేరాఫ్ గా ఎంవిఆర్ విజ్ఞాన కేంద్ర నిలిచింది. 2015 లో టైలరింగ్ లో ఈ విజ్ఞాన కేంద్రంలో దాని తోపాటు మర్రిగూడ, గొల్లగూడ, హైదరాబాద్ రోడ్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 1200 మంది కి పై శిక్షణ ఇచ్చారు. అంతేకాకుండా 2015 డిసెంబర్ 3న ఆదివారం నుండి ప్రతినెల షుగర్, బిపి, ఫిట్స్, పక్షవాతం రోగులకు ప్రతినెల మూడవ ఆదివారం న్యూరో ఎండి. డాక్టర్. గోపాలం శివ నారాయణ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలతోపాటు పేదలకు మందులను పంపిణీ చేస్తున్నారు. కోవిడ్ మహమ్మారి విజంభించి, లాక్ డౌన్ లో ఉన్న సమయంలోను ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించింది. ప్రత్యేకంగా ఐసోలేషన్ కేంద్రం ఏర్పాటు చేసి 80 మందికి మూడు నెలల పాటు వైద్యాన్ని అందించారు. ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న రోగుల తోపాటు వారి బంధువులకు భోజనాన్ని అందించారు. ఫ్రంట్ లైన్ వారియర్స్ అయినా మున్సిపల్ సిబ్బంది, పోలీస్ వారికి పండ్ల పంపిణీ, శానిటేషన్, మాస్కులను, ఎనర్జీ ద్రవణాలను అందించారు.

సాధించిన విజయాలు ఎన్నో...

2011 లో పీజీ సెట్ లో ఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ అక్కనపల్లి మీనయ్య మరి కొంతమంది కోచింగ్ ఇవ్వగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సెంట్రల్ యూనివర్సిటీలో టాప్ 10 ర్యాంకులలో మొదటి 7 ర్యాంకులు ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం లో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు సొంతం చేసుకున్నారు. 2012లో అప్పటి జాయింట్ కలెక్టర్ హరి జోహార్ లాల్ విద్యార్థుల కోసం కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి వరకు సుమారుగా 2000 వేల మందికి పైగా కరాటేలో శిక్షణ ఇచ్చారు. ఇక్కడ శిక్షణ పొందిన ఏడుగురు విద్యార్థులు సొంతంగా కరాటే శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు. కరాటే ఇన్స్ట్రక్టర్ కల్లూరి నగేష్ ఆధ్వర్యంలో తేజస్విని అనే అమ్మాయికి శిక్షణ ఇవ్వగా ముగ్గురు మధ్య జరిగిన జాతీయ స్థాయి పోటీలో తేజస్విని మూడవ బహుమతి పొందింది. ఇప్పటికీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక పథకాలను సాధించారు.2013 నుండి నేటి వరకు సుమారు రెండు వేల మంది విద్యార్థులకు పైగా పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వగా శిక్షణ పొందిన వారిలో 15 మంది వీఆర్ఏ, వీఆర్వోలుగా 20 మందికి పైగా ఎస్సై, పోలీస్, ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్ట్ లకు ఎంపికయ్యారు. గ్రూప్ - 2 ఇద్దరు, రైల్వే శాఖ లో ఆరుగురు ఉద్యోగాలను పొందారు. ఎంవీన్ విజ్ఞాన కేంద్రం నేతత్వంలో పనిచేస్తున్న నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ లో శిక్షణ పొందిన విద్యార్థులు సుమారు 650 మందికి పైగా రాష్ట్రంలోనే గాక ఇతర రాష్ట్రాలలోని వివిధ విశ్వ విద్యాలయాలలో సీట్లు పొందినారు. ఇందులో శిక్షణ పొందిన విద్యార్థులు 100 మంది జూనియర్, డిగ్రీ కళాశాలలో లెక్చరర్స్ గా పని చేస్తున్నారు. 10 మంది విద్యార్థులు డాక్టరేట్ డిగ్రీ పొందినారు. కొద్ది నెలల కింద ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం విద్యార్థి కిరణ్ కుమార్ పంజాబ్ సెంట్రల్ యూనివ్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులైనారు. ప్రస్తుతం టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి (మహిళ) చర్లపల్లి లో ఎకనామిక్స్ లెక్చరర్, ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న షేక్ సుల్తానా, కోదాడ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కే .సైదులు నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ విద్యార్థులే. కోవిడ్ నేపథ్యంలో గూడా తరగతులకు అంతరాయం కలగకుండా ఆన్లైన్లో క్లాస్ లు నిర్వహించి గతం లాగే రాష్ట్ర స్థాయి ప్రథమ రాంక్ ను ఎం వి ఎన్ - న ల్ల గొ ం డ ఎ క నా మి ం క్స్ ఫో ర మ్ సాధించింది. ప్రస్తుతం ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రంలో 150 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తూ వారికి కావలసిన బుక్స్, మాగజైన్ లు, దినపత్రికలు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు. గురుకుల, జూనియర్, డిగ్రీ కళాశాలలో లెక్చరర్స్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో లెక్చరర్స్ కోసం ఆన్లైన్లో 325 మందికి శిక్షణ ఇస్తున్నారు. రాబోయే కాలంలో లైబ్రరీలో కొత్త బుక్స్, నెట్ తో కూడిన కంప్యూటర్ సౌకర్యాలను విద్యార్థులకు అందజేస్తూ సంస్థలు మరింతగా విస్తరించాలనే ఉద్దేశంతో ఉందని ఎం వి ఎన్ సంస్థ నిర్వాహకులు పేర్కొంటున్నారు. కల్పించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు కన్వీనర్ డా.అక్కేనపల్లి మీనయ్య, కార్య నిర్వహణ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి తెలిపినారు.







చదువుకోవడానికి అనువుగా ఉంది
మేడి కిరణ్-నల్లగొండ



గత రెండు సంవత్సరాల నుండి ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రానికి వస్తున్నాను. చదువుకోవడానికి చాలా అనువుగా ఉంటుంది. ప్రతి పుస్తకము లభిస్తుంది. ఇక్కడికి వచ్చే న్యూస్ పేపర్లను చదువుతూ పుస్తకాలను చదువుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాను. ఇటీవలే నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షను బాగానే రాశా. గ్రూప్ 2 కోసం మరింత కష్టపడి చదువుతున్నాను.

ఇక్కడి నుండే ఈవెంట్స్‌కు ప్రిపేరయ్యా
ఆలంపల్లి శిరీష-కన్నెకల్



పోలీసు కానిస్టేబుల్ పరీక్షకు సిద్ధమై విజయవంతంగా పరీక్ష రాశాను. ఈవెంట్స్ కు ఇక్కడి నుండే ప్రిపేర్ అయ్యాను. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. ఉద్యోగం వస్తుందని నమ్మకం ఉంది. గ్రూప్స్ కి ప్రిపేర్ అవుతున్నాను. ప్రైవేట్ ఇన్స్టిట్యూషన్ లో ఉచితంగా ఇన్ని సౌకర్యాలు లభించవు. నేను ఉద్యోగం పొందాక నా వంతుగా సంస్థ అభివద్ధికి కృషి చేస్తాను.

సకల సౌకర్యాలు ఉన్నాయి
కస్తూరి రామకృష్ణ-మామిళ్లగూడెం



చదువుకోవడానికి కావలసిన సకల సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. 2015 నుండి ఇక్కడికి వస్తున్నాను. గతంలోనే గ్రూప్ 2 వచ్చేది. ఇంటర్వ్యూలో మిస్సయింది. ప్రస్తుతం జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం చేస్తున్నానంటే కారణం ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రమే. మరొక్కసారి గ్రూప్ 2 రాయడానికి సిద్ధమవుతున్న.

విద్యార్థుల గమ్యాన్ని నిర్దేశించేది పట్టుదల, క్రమశిక్షణే

- మా కళాశాలలోనే క్వాలిఫైడ్ అధ్యాపకులు
- ప్రయివేటుకు దీటుగా ఫలితాలు
- 180 మంది కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులైజేషన్
- ఈసారి అడ్మిషన్లు పెరిగే అవకాశం
- 'నవతెలంగాణ'తో డీఐఈఓ దస్రు నాయక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలు వెలువడిన తర్వాత ప్రయివేట్ కళాశాలల హవా అంతా ఇంతా ఉండదు. అన్ని ర్యాంకులు.. అత్యధిక మార్కులు మావే అంటూ ఆర్భాటాలు చేస్తూ ఉంటాయి. అయితే ఈ ఏడాది ప్రభుత్వ కళాశాలలు సైతం ప్రయివేటు కళాశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టాయి. గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగుగానే ఉన్నాయి. ఈసారి కాస్త ర్యాంకు పెరిగినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా చూస్తే జిల్లాది ఉత్తమమైన ర్యాంకు. ప్రభుత్వ కళాశాల అంటే అందరికీ చిన్న చూపే. వసతులు లేమి, అధ్యాపకులు ఉండరనే భావన అందరిలోను ఉంది. కానీ ఇదంతా గతం. మారుమూల ప్రాంతాలలోనూ జూనియర్ కళాశాలలు ప్రయివేటుకు దీటుగా మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాయి. ప్రభుత్వ కళాశాలలో నేడు మెరుగుపడ్డాయి. మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అధ్యాపకులు బోధిస్తున్నారు. ప్రయివేటు కంటే ప్రభుత్వ కళాశాలలోనే చదువు బాగుంటుందని.. క్వాలిఫైడ్ అధ్యాపకులతో బోధన మా కళాశాలలోనే సాధ్యమని.. కళాశాలకు రెగ్యులర్‌గా వస్తు క్రమశిక్షణ.. పట్టుదలతో చదివితే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకుంటారు. అదే వారి గమ్యాన్ని నిర్దేశిస్తుంది అంటున్న డీఐఈఓ దస్రు నాయక్‌తో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ.

జిల్లాలో ఎన్ని ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి? ర్యాంకులు ఏమైనా వచ్చాయా?

జిల్లాలో అన్ని కలిపి 127 కళాశాలలు ఉండగా ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్, కస్తూరిబా, కళాశాలలు అన్నీ కలిపి 50 ఉన్నాయి. అందులో 77 ప్రయివేట్ కళాశాలలు కాగా 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇటీవలే ఒక కళాశాలను నూతనంగా నార్కట్‌పల్లి మండలంలో ఏర్పాటు చేశారు. నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని వీ. నిక్షిత 984 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఒకేషనల్ కోర్సుకి సంబంధించి ప్రభుత్వ వత్తి విద్యా జూనియర్ కళాశాల నల్లగొండలో చదివిన విద్యార్థిని బీ. తేజస్వినికి 983 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు.



ఈసారి ర్యాంకు పెరిగినట్టేనా..?

జిల్లాస్థాయి ర్యాంకు పడిపోయిన మాట వాస్తవమే. కానీ రాష్ట్ర స్థాయిలో జిల్లాది ఉత్తమమైన ర్యాంకే. ఈసారి మరింత మెరుగైన ఫలితాల కోసం కషి చేస్తాం.



ప్రభుత్వ కళాశాలలు వదిలి ప్రయివేటుకు విద్యార్థులు ఎక్కువ మంది వెళ్తున్నారు. కారణం ఏమిటి?

ప్రభుత్వ కళాశాలలోనూ విద్యార్థులసంఖ్య తక్కువేమీ లేదు. కాకపోతే ప్రయివేట్ కళాశాలలో కొంత ఎక్కువ ఉంది. ప్రయివేట్ కళాశాలలో హాస్టల్ వసతి ఉండడంతో తల్లిదండ్రులు అక్కడ చేర్చుతున్నారు.

ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాల లేమి ఉందంటున్నారు. దానిపై స్పందన ఏమిటి?

ఒకప్పటి పరిస్థితి నేడు లేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. విద్యార్థులకు కావలసిన అన్ని వసతులను, సౌకర్యాలను కల్పిస్తున్నారు.

ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఎంత? గతంతో పోలిస్తే తగ్గిందా పెరిగిందా?

ఈ సంవత్సరం నేటి వరకు 431 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. ఆగస్టు వరకు అడ్మిషన్లు జరుగుతాయి. సుమారు 3 వేలకు పైగా విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది. గత సంవత్సరం కూడా 3 వేల పైనే విద్యార్థుల సంఖ్య ఉంది.

ప్రస్తుతం కళాశాలలో ఎలాంటి కోచింగ్‌లను ఇస్తున్నారు?

రెగ్యులర్ తరగతులతో పాటు ఎంసెట్, జేఈఈ, నీట్, కోచింగ్ అంతేకాకుండా వార్షిక పరీక్షలకు ప్రత్యేకమైన తరగతులు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.

ఒకే పేరు మీద మూడు, నాలుగు కళాశాల బ్రాంచ్‌లను నడుపుతున్నారంటున్నారు అది నిజమేనా?

అదేమీ లేదు. ఎన్ని బ్రాంచ్‌లు ఉన్న అన్ని బ్రాంచీలకి అనుమతులు ఉన్నాయి. అనుమతులు లేనివి ఏమైనా మా దష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం.

కొన్ని ప్రయివేటు కళాశాలలో పుస్తకాలను అమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతుంది?

ప్రయివేటు కళాశాలలో పుస్తకాలను అమ్మడానికి వీల్లేదు. నిబంధన అతిక్రమిస్తే చర్యలు ఉంటాయి. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన మెటీరియల్ ఏమైనా ఇస్తే ఇచ్చి ఉండొచ్చు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రయివేట్ కళాశాలలో ఫీజులకు సంబంధించి ప్రభుత్వం నిబంధనలు పెట్టాలి. అలా పెట్టకపోవడం వల్లే ఫీజుల దోపిడీ జరుగుతుంది.

అధ్యాపకుల కొరత ఏమైనా ఉందా?

ఏమీ లేదండి. రెగ్యులర్ అధ్యాపకులు 233 మంది ఉండాలి. ప్రస్తుతం 183 మంది ఉన్నారు. నోటిఫికేషన్ ద్వారా 50 మంది గెస్ట్ లెక్చరర్లను నియమించి బోధనను అందిస్తున్నాం. ఈసారి గెస్ట్ లెక్చరర్‌ల నోటిఫికేషన్ ఇంకా రాలేదు.

ఎంతమంది కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేశారు?

ఇప్పటివరకు 130 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేశాం. ఇంకా 17 మంది రెగ్యులర్ అయ్యే అవకాశం ఉంది.

విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలంటే ఏం చేయాలి?

ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలి. ప్రయివేట్‌తో పోలిస్తే ప్రభుత్వ కళాశాలలో క్వాలిఫైడ్ అధ్యాపకులు ఉంటారు. కళాశాల ప్రారంభం కాగానే పుస్తకాలు, బట్టలు సమయానికి విద్యార్థులకు అందజేస్తూ మధ్యాహ్న భోజనం కూడా పెడితే బాగుంటుంది.

కళాశాలలో విద్యార్థులకు ఏమేమి అందిస్తారు?

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య ఉంటుంది. క్వాలిఫైడ్ లెక్చరర్లతో బోధన, ఉచిత పుస్తకాల పంపిణీ, రెండు సంవత్సరాల కాలంలో 9 వేల రూపాయల వరకు స్కాలర్‌షిప్ వస్తుంది.

విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరాలంటే ఏం చేయాలి?

విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు హాజరైతే ఉత్తమ ఫలితాలు వస్తాయి. వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గం ఏర్పడుతుంది. కష్టపడుతూ పట్టుదలతో చదవాలి.

ఇంటర్ పాసైన వారికి అలర్ట్..

- పై చదువుల కోసం ఉన్న ఆప్షన్స్ ఇవే.. ఓ లుక్కేయండి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

మీరు ఇంటర్ పాసయ్యారా? తర్వాత ఏం చదవాలో తెలియక తికమక పడుతున్నారా? అయితే.. ఈ వివరాలు మీ కోసమే. ఓ లుక్కేయండి.

తెలంగాణ, ఏపీలో ఇప్పటికే ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ అనేది ప్రతీ విద్యార్థి జీవితంలో ఓ ముఖ్యమైన దశ. విద్యార్థి భవిష్యత్ ను నిర్ణయించేది కూడా ఈ స్థాయిలోనే జరుగుతుంది. ఇంటర్ తర్వాత ఏ కోర్సును ఎంచుకోవాలి? ఇంటర్ తర్వాత ఉన్నత చదువుకు ఎలాంటి మార్గాన్ని వెతుక్కోవాలి అన్న అంశంపై విద్యార్థులు తర్జనభర్జన పడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఇంటర్ తర్వాత అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలు అందిస్తున్నాం.

–ఇంటర్ చదివిన వారంతా మూడేళ్ల సాధారణ డిగ్రీ కోర్సులో చేరొచ్చు. ఈ కోర్సుల్లో ఇంటర్ మార్కుల ఆధారంగానే అడ్మిషన్లు లభిస్తాయి. ఎలాంటి ఎంట్రెన్స్ ఉండదు. ఇంటర్ లో మీరు చదివిన గ్రూప్ ఆధారంగా మీరు డిగ్రీ లో గ్రూపును ఎంచుకోవాల్సి ఉంటుంది. తెలంగాణలో ఇప్పటికే డిగ్రీ అడ్మిషన్ల కోసం దోస్త్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది.

ఇంటర్ (ఎంపీసీ): ఇంటర్ లో ఎంపీసీ చదివిన వారు డిగ్రీ వద్దనుకుంటే నాలుగేళ్ల బీటెక్ లో చేరొచ్చు. ఇందుకోసం ఆయా ప్రభుత్వాలు నిర్వహించే ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఆ పరీక్షల్లో మీరు సాధించిన ర్యాంకు ఆధారంగా నిర్వహించే కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఆ కౌన్సెలింగ్ లో మీరు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా మీకు సీట్ల కేటాయింపు ఉంటుంది.



ఇంటర్ (బైపీసీ): మీరు ఇంటర్ లో బైపీసీ గ్రూప్ తీసుకుని ఉంటే.. మీకు డిగ్రీతో పాటు పలు మెడికల్ కోర్సుల్లోనూ చేరే అవకాశం ఉంటుంది. ఇందుకోసం నీట్ , ఎంసెట్ తదితర పరీక్షలను రాయాల్సి ఉంటుంది. తద్వారా మీ ఆసక్తికి అనుగుణంగా ఎంబీబీఎస్, బీఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ తదితర కోర్సుల్లో చేరొచ్చు.
– ఇంకా ఇంటర్ అర్హతతో నేషనల్ డిఫెన్స్ అకాడమీలోనూ చేరే అవకాశం ఉంటుంది. తద్వారా నేవీ, ఆర్మీ , ఎయిర్ ఫోర్స్ లో చేరొచ్చు.

ఇంటర్ తర్వాత బాగా డిమాండ్ ఉన్న కోర్సులివే..!

ఇంటర్మీడియట్ తర్వాత బాగా డిమాండ్ ఉన్న కోర్సుల జాబితాను ఓసారి పరిశీలిద్దాం.

మన విద్యావ్యవస్థలో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సుతో మొదలయ్యే కాలేజీ దశ విద్యార్థి భావి జీవితానికి అత్యంత కీలకం. పాఠశాల దశకు పూర్తి భిన్నమైన ఇంటర్మీడియట్‌లో వివిధ కోర్సులు, గ్రూపులు ఉంటాయి. తన ఆసక్తి, ఆకాంక్షలకు అనుగుణంగా ఒక స్పష్టమైన నిర్ణయంతో ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు ప్రవేశం పొందాలి. ఉన్నత చదువులు, మంచి కెరీర్‌కు ఇక్కడే బీజం పడుతుంది. ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, సైన్స్, ఆర్ట్స్ వంటి సబ్జెక్టులను ఎంపిక చేసుకునేవారు సంబంధిత సబ్జెక్టుల్లోనే ఉన్నత చదువులకు, మేలైన కెరీర్‌కు బాటలు వేసుకోవాలి. కాలేజీ స్థాయిలోనే కెరీర్‌కు సరైన వ్యూహం అవసరం. ఆసక్తి, అభిరుచి, నైపుణ్యాలతో పాటు భవిష్యత్‌లో అవకాశాలు, లక్ష్యసాధన, ఉపాధి, పరిశోధన వంటి అంశాలను బేరీజు వేసుకోవాలి. ఇంటర్‌లో ఆప్షన్ల ఎంపికపైనే కెరీర్ ఆధారపడి ఉంటుంది. డిగ్రీ, ఇతర ఉన్నత చదువులు, పరిశోధన, ఇతర కోర్సులకు ప్లానింగ్ ఇంటర్మీడియట్ దశలోనే అని విద్యార్థులు గ్రహించాలి. ఇంటర్లో ముందుచూపు ఉంటేనే భవిష్యత్ ఆశాజనకంగా ఉంటుంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే ఇంటర్మీడియట్ దశలోనే విద్యార్థులు సరైన నిర్ణయం తీసుకోవాలి

ఇంటర్ తర్వాత బాగా డిమాండ్ ఉన్న కోర్సులివి

ఈ-కామర్స్/డిజిటల్ మార్కెటింగ్
హోటల్ మేనేజ్‌మెంట్
యానిమేషన్/మల్టీమీడియా
ఫ్యాషన్ డిజైనింగ్/ ఇంటీరియర్ డిజైనింగ్ తదితరాలు
ఈవెంట్ మేనేజ్‌మెంట్
స్టాటిస్టిక్స్
మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ
బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్
ఇన్సూరెన్స్
ఎడ్యుకేషన్ టెక్నాలజీలాజీ
ఫైన్ ఆర్ట్స్/ఆర్కిటెక్చర్

ఇంటర్ తర్వాత ఏయే కోర్సులు, ప్రవేశ పరీక్షలు రాయొచ్చో తెలుసా?



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ఇంటర్మీడియట్ తర్వాత ఏ కోర్సు తీసుకోవాలనే సందేహాలు చాలామంది విద్యార్థుల్లో ఉంటాయి. ఇంటర్ తర్వాత ఎన్నో కెరీర్ ఆప్షన్లు ఉన్నా.. కోర్సు ఎంపిక చేసుకోవడంలో తికమక పడిపోతుంటారు. విద్యార్థి ఏ రంగంలో ఉన్నత విద్య చేయాలో నిర్చయమైతే.. అభిరుచిని బట్టి ఆయా కోర్సుల్ని ఎంచుకొని కెరీర్‌ను చక్కగా తీర్చిదిద్దుకోవచ్చు. ఇంజినీరింగ్, మెడిసిన్, సైన్స్, కామర్స్, ఆర్ట్స్ రంగాల్లో కోర్సుల వివరాలు, ఇంటర్ తర్వాత ఉన్నత విద్య కోర్సుల కోసం ఏయే



ప్రవేశపరీక్షలు అందుబాటులో ఉంటాయో? ఆ వివరాలు మీకోసం..

ఇంటర్ తర్వాత ఎన్నో మార్గాలు..

ఎంపీసీ చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌తోపాటు కెరీర్ అవకాశాలుఇంజనీరింగ్ కెరీర్: ఎంపీసీ చదివిన విద్యార్థుల్లో అధికశాతం ఇంజనీరింగ్‌ను కెరీర్‌గా ఎంచుకుంటారు. ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, యూనివర్సిటీల పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలలు ప్రవేశాలు కల్పిస్తున్నాయి. అందుకు ప్రతి ఏటా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు.

జేఈఈ

ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలలో ప్రవేశానికి నిర్వహించే పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్. ఇది మెయిన్, అడ్వాన్స్‌డ్ అనే రెండు దశలుగా ఉంటుంది. జేఈఈ మెయిన్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశ కౌన్సెలింగ్‌కు అర్హత లభిస్తుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ కూడా రాసిన విద్యార్థులకు వచ్చిన ర్యాంకు ఆధారంగా ఐఐటీల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

ఎంసెట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు ఎంసెట్ పరీక్షను ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుంది. ఎంసెట్ ర్యాంకు ద్వారా ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ కల్పిస్తారు.

బిట్‌శాట్: దీని ద్వారా ప్రముఖ బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఇంజనీరింగ్ కోర్సుల్లో అడుగుపెట్టొచ్చు. అలాగే వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, తదితర ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లు ప్రవేశ పరీక్షల ద్వారా అడ్మిషన్‌లు కల్పిస్తున్నాయి.


బీఎస్సీ ఎంపీసీలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు డిగ్రీ స్థాయిలో బీఎస్సీని కూడా ఎంపిక చేసుకోవచ్చు. బీఎస్సీ కోర్సులోనూ వివిధ స్పెషలైజేషన్లు ఉంటాయి.

ఉద్యోగావకాశాలు: ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ చదివిన విద్యార్థులకు.. యూపీఎస్సీ నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఎగ్జామినేషన్, స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్ ఎగ్జామినేషన్ (ఎస్‌సీఆర్ఏ), ఇండియన్ ఆర్మీ నిర్వహించే 10o2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ వంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు.. అనేక స్టేట్ లెవల్ ఉద్యోగాలకు అర్హులే.

బైపీసీ చదివిన విద్యార్థులకు కెరీర్ అవకాశాలు

బైపీసీ

మెడికల్ ఫీల్డ్‌లో సెటిల్ అవ్వాలనుకునే విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయవల్సి ఉంటుంది. వైద్యులుగానేకాకుండా.. బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండ్రీ, డైరీ టెక్నాలజీ, పౌల్ట్రీ సైన్స్, ఫిషరీస్, ఆక్వాకల్చర్ వంటి మరెన్నో కోర్సులు కూడా ఉన్నాయి. బీఎస్సీతోపాటు, బీజడ్‌సీతోపాటు బయోకెమిస్ట్రీ, బయో ఫిజిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్, మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ, జెనెటిక్స్ తదితర లైఫ్ సైన్సెస్ కోర్సులు కూడా డిగ్రీ స్థాయిలో చదవవచ్చు.



ఫార్మసీ కోర్సులు

పీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు బీఫార్మసీ, ఫార్మా-డీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ అనే మూడు స్థాయిల కోర్సులు చేయవచ్చు. బీఫార్మసీ, ఫార్మా-డీకి ఎంసెట్‌లో ర్యాంకు ఆధారంగా ప్రవేశం లభిస్తుంది. కోర్సు పూర్తి చేసిన తర్వాత ఫార్మసీ, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, క్లినికల్ రీసెర్చ్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందవచ్చు.

మెడికల్ కోర్సులు

మెడికల్ రంగంలో ఎంబీబీఎస్, బీడీఎస్, బ్యాచిలర్ ఆఫ్ హెూమియోపతి, బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ సైన్సెస్ కోర్సులు

ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, ఆప్టోమెట్రీ, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ కోర్సులు

బైపీసీ ఉత్తీర్ణులకు డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ స్థాయిల్లో బీఎస్సీ నర్సింగ్ కోర్సులు కూడా చేయవచ్చు

హెచ్‌ఈసీ విద్యార్థులకు కెరీర్ అవకాశాలు

హెచ్‌ఈసీ విద్యార్థులు సాధారణంగా డిగ్రీ స్థాయిలో బీఏను ఎంచుకుంటారు. హెచ్‌ఈసీ పూర్తి చేసినవారు సివిల్ సర్వీసెస్, రాష్ట్ర పబ్లిక్ సర్వీసెస్,



వీఆర్వో/వీఆర్ఏ వరకూ అన్ని పోటీ పరీక్షలు రాయవచ్చు. హెచ్‌ఈసీ విద్యార్థులు సంప్రదాయ బీఏ కోర్సుకు ప్రత్యామ్నాయంగా బీఏ-ఎల్ఎల్‌బీ కూడా చేయవచ్చు. ఇంటర్మీడియెట్ అర్హతతో ఐదేళ్ల లా కోర్సులో అడుగుపెట్టొచ్చు. కార్పొరేట్ అవసరాలకు అనుగుణంగా 'లా' కోర్సులో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, కార్పొరేట్ లా వంటి తదితర కొత్త సబ్జెక్టులను ఎంచుకోవచ్చు. లా పూర్తి చేసిన అభ్యర్థులు కేవలం న్యాయవాద వత్తికే పరిమితం కాకుండా కార్పొరేట్ కొలువులు సొంతం చేసుకోవచ్చు.

సీఈసీ

సాధారణంగా సీఈసీ విద్యార్థులు డిగ్రీ స్థాయిలో బీకాం కోర్సును ఎంచుకుంటారు. డిగ్రీతోపాటు సీఏ, సీఎస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులను పూర్తిచేయొచ్చు. చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ.. సీఈసీ విద్యార్థులు ఎంచుకోదగిన మూడు ముఖ్యమైన ప్రొఫెషనల్ కోర్సులు.

ఇంటర్ అర్హతతో రాయదగిన పోటీ పరీక్షలు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్, తపాలా శాఖలో పోస్టల్ అసిస్టెంట్స్, సార్టింగ్ అసిస్టెంట్ ఉద్యోగాలు, పోలీస్ శాఖలో కానిస్టేబుల్ పోస్టులు, పారా మిలిటరీ పోస్టులు (జాతీయ స్థాయిలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఇండో-టిబెటిన్ బోర్డర్ ఫోర్స్ తదితర పారా మిలిటరీ విభాగాల్లోనూ కానిస్టేబుల్ ఉద్యోగాలు), రాష్ట్ర స్థాయిలో అన్నిరకాల గ్రూప్-4 ఉద్యోగాలు పొందవచ్చు. డీఈడీతో ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌జీటీ ఉద్యోగాలు సాధించవచ్చు. అలాగే టూరిజం అండ్ హాస్పిటాలిటీ కోర్సుల్లో చేరవచ్చు.

ఫైన్ ఆర్ట్స్‌తో కలర్‌ఫుల్ కెరీర్



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

కొన్ని రంగాల్లో సృజనాత్మకతుంటే.. ఆకాశమే హద్దు. క్రియేటివిటీతో కెరీర్‌లో దూసుకుపోవచ్చు.వ్యక్తిగత సృజనాత్మకతను సానపెట్టే కోర్సులు కొన్ని ఉన్నాయి. అవే.. ఫైన్ ఆర్ట్స్ కోర్సులు వీటిని బ్యాచిలర్ స్థాయిలో వివిధ సంస్థలు అందిస్తున్నాయి. వాటిలో ముఖ్యమైనది హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ) ఈ విద్యాసంస్థ ఫైన్ ఆర్ట్స్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆవివరాలు..

ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సుల్లో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని జేఎన్ఏఎఫ్ఏయూ ఫైన్ ఆర్ట్స్ కోర్సులను అందిస్తోంది. బ్యాచిలర్ స్థాయిలో బీఎఫ్ఏలో పెయింటింగ్, అప్లయిడ్ ఆర్ట్స్, స్కల్ప్చర్, ఫొటోగ్రఫీ, యానిమేషన్ కోర్సుల్లో ఈ యూనివర్సిటీ ప్రవేశాలు కల్పిస్తోంది. 2023-24 విద్యాసంవత్సరానికి సబంధించి ప్రవేశాలకు ఫైన్ ఆర్ట్స్ అండ్ డిజైన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఏడీఈఈ)ని నిర్వహించనుంది. ఈ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా అడ్మిషన్ కల్పిస్తారు. ఇంటర్ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫొటోగ్రఫీకోర్సుకు

కంపోజిషన్ అండ్ విజువల్ కమ్యూనికేషన్‌స పరీక్ష 100మార్కులకు ఉంటుంది. పరీక్ష సమయం 90 నమిషాలు, ఇందులో డ్రాయింగ్, కంపోజిషన్ నైపుణ్యాలు పరిశీలిస్తారు. పెన్సిల్‌తో ఇచ్చిన చిత్రలకు షేడ్‌లు ఇవ్వాలి. అక్కడున్న చిత్రాలను క్రమపద్ధతిలో అమర్చాలి. ఏదైనా అసంపూర్ణ దృశ్యం ఇచ్చి దాని చుట్టూ ఉండే అవసరమైన ఇతర అంశాలను అందులో చేర్చి తీర్చిదిద్దమంటారు. వీటన్నింటికీ పరీక్షలో ప్రాధాన్యం ఉంటుంది. మరో అబ్జెక్టివ్ టైప్ 50మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 50 నిమిషాలు. ఇందులో జీకే, కరెంట్ అఫైర్స్15, ఇంగ్లీష్15, జనరల్ ఆర్ట్ ఓరియంటెడ్ 20 ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయిస్తారు.



ఇంటీరియర్ డిజైన్‌లోనూ

ఈ పరీక్షను 200మార్చులకు 3గంటల వ్యవధితో నిర్వహిస్తారు. ఇందులో జేకే, కరెంట్ అఫైర్స్ 20, కమ్యూనికేషన్ స్కిల్స్ 50, ఇలస్ట్రేటివ్, అనలిటికల్ అండ్ డిజైన్ ఎబిలిటీ 50, మెమోరీ డ్రాయింగ్ 30, కలర్ కో ఆర్డినేషన్ 30మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు.

ఉద్యోగ అవకాశాలు

ఆయా ఫైన్‌ఆర్ట్స్ కోర్సుల ఉత్తీర్ణ్‌నలకు నైపుణ్యాలుంటే విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి. ఆర్ట్ స్టూడియోలు, అడ్వర్టైటజింగ్ కంపెనీలు, గ్రాఫిక్, ప్రింటింగ్ , పబ్లిషింగ్, ఫ్యాషన్ సంస్థలు, ఎలక్ట్రానిక్, టెక్స్‌టైల్ పరిశ్రమ, ఫిల్మ్ అండ్ థియేటర్, మల్టీమీడియా, యానిమేషన్, తదితర సంస్థల్లో ఉద్యోగాలు ఇస్తున్నాయి. గ్యాలరీల్లో వీరు తమ ప్రతిభను చూపించవచ్చు. ఫొటోగ్రఫీ చేసిన వారికి ఉపాధి కొదవలేదు. వీరికి ఫ్రీలాన్సింగ్, స్వయం ఉపాధికి కూడా అవకాశం ఉంటుంది.

ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్‌పరిధిలో తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన, గాయ పడిన గీత కార్మికుల కుటుంబాలకు హైదరా బాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న ఆత్మ గౌరవ సమ్మేళన సభలో ఆదివారం ఎక్స్ గ్రేషియా చెక్కులను ఎక్సైజ్లు జ్యోతి రెడ్డి, రాంబాబు అంద జేశారు.ఎక్సైజ్ జిల్లా నావరింటెండెంట్ కె.నవీన్‌కుమార్, సీఐ చంద్రశేఖర్ ఆదేశాలతో బాధిత కుటుంబాలకు ఎస్ఐలు చెక్కులు అంద జేసినట్టు గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య గౌడ్ ఆదివారం విలేకరులకు తెలిపారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సోమ సైదులు, గంగదేవి సత్తయ్య ఇటీవల తాట చెట్టు పై నుంచి పడి మృతి చెందగా రూ.5 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన బత్తిని శ్రీనివాస్‌కు రూ.5 లక్షలు, బీసు కిష్టయ్యకు రూ.10 వేల చెక్కులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మొరి గాల రాజయ్య, కోశాధికారి ఎడ్ల చంద్రయ్య, డైరెక్టర్లు బైరు భిక్షం, లబ్ధిదారులు సోమ లక్ష్మీ, మహేష్, శ్రీశైలం,భీముడు తది తరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల అనారోగ్యంతో పట్టణంలోని చింతకింది వాసుధేవ్ మృతిచెందగా ఆదివారం డాక్టర్ చింత కింది మురాహారి ఆధ్వ ర్యంలో కుటుంబాన్ని పద్మశాలి చేయూత సభ్యు లు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.50 కిలోల బియ్యం అంద జేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ కుమార్, వంగరిశివ కుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన అధ్యక్షునిగా వెంకట్‌రెడ్డి

వలిగొండరూరల్ : మండలంలోని పులిగిల్ల గ్రామంలో ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి (మదర్‌డెయిరీ) నూతన చైర్మెన్‌గా కొమ్మిడి వెంకట్‌రెడ్డిని ఎన్నుకున్నారు.నూతన డైరెక్టర్లుగా వడ్డేమాన్ ఎల్లయ్య, కంబాలపల్లి లింగస్వామి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొమ్మిడి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షుని ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.గ్రామ రైతుల కోసం మదర్‌డెయిరీ తరపున తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్, ఉపాధ్యక్షులు వాకిటి సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు బుగ్గ బీరప్ప, జక్కిడిచంద్రారెడ్డి, బుగ్గ శ్రీనివాస్, సంగపాకమధు, మెరుగుకృష్ణ, బందారపు నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేమాన్ దేవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క దామోదర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వడ్లకొండ నాగరాజు,పల్లెర్ల మల్లేష్, కిషోర్, మహేష్, పల్లెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణానికి చెందిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు చింతగింది వెంకటేశ్వర్లు తండ్రి చింతకింది వాసుదేవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.దీంతో ఆదివారం ఆలేరు పట్టణంలో ఆదివారం దశదినకర్మను పురస్కరించుకొని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు శానుర్‌బాబా ఆధ్వర్యంలో పట్టణంలోని సిల్క్‌నగర్ నివాసం వద్ద రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పోతుగంటి సంపత్ కుమార్, జర్నలిస్టులు బైరివిశ్వనాథం, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెంచికల్‌పహాడ్ మదర్‌డెయిరీ చైర్మెన్‌గా రవి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామంలో మదర్ డెయిరీ (నార్మల్) పాల సెంటర్ ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.నూతన చైర్మెన్‌గా బొల్ల రవి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా డైరెక్టర్లుగా బి.శివ, సీహెచ్.సురేష్, ఎస్.భిక్షపతి, బి.మహేష్, ఎస్.పాండు రమేష్,కె.ఎట్టయ్య, బి.శ్రీనివాస్, జి.మల్లయ్య,ఎస్.జంగయ్య ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి మహంకాళి తెలిపారు.బొల్ల రవి ఎన్నిక పట్ల బీఆర్ఎస్ నాయకులు, రైతు సమన్వయ సమితి జిల్లాసభ్యులు సిలివేరు యేసు, గ్రామశాఖ అధ్యక్షుడు గోప నర్సింహ, సిలివేరు మధు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.భూములు అభినందనలు తెలిపారు.

దళితుల అభ్యున్నతికి కేసీఆర్ నిరంతరం కృషి

నవతెలంగాణ-బీబీనగర్

రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకోసం రాష్ట్రంలో రెండో విడతగా దళితబంధు పథకం అమలు కోసం ఉత్తర్వులు జారీ చేశామని టీఆర్ఎస్వీ జిల్లా ప్రధానకార్యదర్శి జక్కి నగేష్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనకబాటుకు గురైన దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ రైతుబంధు పథకాన్ని రూపొందించారన్నారు.దేశచరిత్రలోనే ఏ రాష్ట్రం ముఖ్యమంత్రి చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిపిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్న కేసీఆర్‌కు దళితులంతా అండగా నిలవాలని కోరారు.

నియోజకవర్గానికి నిధుల వరద



- అభివృద్ధి, సంక్షేమానికి రూ.5402.67 కోట్లు
- ఎస్సీ,ఎస్టీకార్పొరేషన్ ద్వారా రూ.22.99కోట్లు
- నియోజకవర్గంపై మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ
- 29న తుంగతుర్తి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన
- పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దమొత్తంలో నిధులు మంజూరు కావడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కేటీఆర్, జగదీష్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆ నియోజకవర్గంలో సాధించాలనుకున్న అభివృద్ధి సాధ్యమైందని ఆ పార్టీ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకు రావడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి ఎనలేనిదని రైతాంగం అభిప్రాయపడుతున్నారు. వీటితోపాటు వివిధ అభివృద్ధి, సంక్షేమ పతకాలను తీసుకురావడంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఎనలేని కృషి చేశారని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోడ్లు, భవనాలు, పాఠశాల భవనాలు, సాగునీటి కాల్వలు, పెన్షన్లు, రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మీ, తదితర పథకాల ద్వారా పేదలు, వృద్ధులు, రైతులకు ప్రభుత్వం దగ్గరైందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం నియోజకవర్గంలో రూ.5402.67 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి, కొత్త పనుల శంకుస్థాపన కోసం ఈనెల 29 మంత్రి కేటీఆర్, జగదీశ్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటించనున్నారు.



నియోజకవర్గంలో జరిగిన ప్రగతి...

నియోజకవర్గంలో ముఖ్యంగా దళితబంధు పథకం ద్వారా 2407 కుటుంబాలకు రూ.240 కోట్లు పంపిణీ చేశారు. బంజారాల భవనం కోసం రూ. కోటి రూపాయలు, ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 5.75కోట్లతో నిర్మించారు. నియోజకవర్గంలోని అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ. కోటి కేటాయించారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5.75కోట్లతో నిర్మాణం పూర్తి చేశారు. రైతు బంధు, రైతు బీమా ద్వారా రైతాంగానికి బీఆర్ఎస్ ప్రభుత్వం దగ్గరైంది. నియోజకవర్గంలో రైతు బంధు ద్వారా 93929 మంది రైతులకు 1092.19 కోట్ల రూపాయలు పంపిణీ చేశారు. రైతు బీమా ద్వారా 959 మంది రైతులకు రూ. 47.95 కోట్ల రూపాయలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో గొర్రెల పంపిణీ కోసం 8466 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారికి రూ.105.82 కోట్లు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 2642 మందికి రూ. 4.75కోట్లను మంజూరు చేశారు. ఇప్పటి వరకూ కేసీఆర్ కిట్‌ను 8245 మందికి పంపిణీ చేశారు. వీరికి రూ. 12.84కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. కల్యాణలక్ష్మీ కోసం 10374 మంది దరఖాస్తు చేసుకోగా వారికి రూ.100.34కోట్లు పంపిణీ చేశారు. జిల్లాలో ఆసరా పెన్షన్ల లబ్దిదారుల సంఖ్య 49130 మందికి రూ. 947.38 కోట్లను పంపిణీ చేశారు. పల్లె ప్రకృతి వనాల నిర్మాణం కోసం రూ. 9.24 కోట్లు, 154 పల్లెల్లో ప్రకృతి వనాల నిర్మాణం కోసం 9. 24కోట్లు, 154 వైకుంఠదామాల కోసం 32.94కోట్లు ఖర్చు చేశారు. మిషన్ కాకతీయ ద్వారా జరిగిన 478 పనులకు గాను రూ. 320.43 కోట్లు ఖర్చు చేశారు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ద్వారా జరిగిన 3465పనులకు గాను రూ. 480కోట్లకుపైగా ఖర్చు చేశారు.

మత్స్య కారుల అభివృద్ధి కోసం రూ.1.72కోట్ల విలువైన చేపపిల్లలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 358 మంది లబ్దిదారులకు రూ.7.25కోట్లను కేటాయించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1424మంది లబ్దిదారులకు రూ. 15.74కోట్లు కేటాయించారు. బీ సీ కార్పొరేషన్‌కు 642 మంది లబ్దిదారులకు రూ.7.87కోట్లు, మైనార్టీకార్పొరేషన్ ద్వారా 17మంది లబ్దిదారులకు రూ.29.లక్షలు కేటాయించారు. 33/11కెవి 133 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ల కోసం రూ.96కోట్లు ఖర్చు చేశారు. పేదలు ఇబ్బందులు పడకుండా నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణంకోసం రూ.44కోట్లు కేటాయించారు. కేజీబీవీ, రెసిడెన్షియల్, జూనియర్ కళాశాలల కోసం రూ.7.50 కోట్లు ఖర్చు చేశారు. 6.59 కోట్లతో వ్యవసాయయాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశారు. సూర్యాపేట నుండి జనగాం, తారామతి పేట నుండి భద్రాచలం వరకు నూతన రహదారి నిర్మాణం చేపట్టారు. రూ. 60లక్షలతో మత్యకార్మికుల భవనం, రూ. 40 కోట్లతో మోత్కూరు మన్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అర్వపల్లిలోని లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయ అభివృద్ధి కోసం రూ.5కోట్ల రూపాయలు మంజూరుచేశారు. సమభావనా సంఘాల సభ్యులకు రూ. 5.75కోట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి తన నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్లే ఇంత అభివృద్ధి సాధ్యమైందని శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ గర్వంగా చెబుతున్నారు.

ఉచిత వైద్య శిబిరం, సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలం ముస్యాలపల్లి గ్రామంలో, భువనగిరి పట్టణంలోని ఆర్‌కె హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, సీసీ కెమెరాలను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్యాలపల్లి గ్రామంలో ఆర్‌కె హాస్పిటల్,చావా ఫౌండేషన్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు.గ్రామ ప్రజలందరూ ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలన్నారు.తెలంగాణలో ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడం సీఎం కేసీఆర్ కల అన్నారు.మహిళల ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలంతా ఉపయోగించుకోవాలని కోరారు.గ్రామ ప్రజల రక్షణ కోసం గ్రామంలో మొత్తం 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.గ్రామంలోని కులసంఘాల కోరిక మేరకు కురుమ సంఘం భవనానికి 10 లక్షల రూపాయలు , గౌడ సంఘ భవనానికి 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్,జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, సర్పంచ్ గంటెపాక యాదగిరి, ఎంపీటీసీ కంచి లలిత, మండల అధ్యక్షులు జనగాంపాండు, మండల రైతు కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, మండల నాయకులు కేశపట్నం రమేష్, అబ్బగాని వెంకట్‌గౌడ్, జిలుగు సతీష్ పవన్, మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మండల ఉపాధ్యక్షులు మల్లెల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు పాల మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-గుండాల

9 ఏండ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం గుండాల మండలంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి తెలిపారు.ఆదివారం మండలకేంద్రంలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు..ఇంటి నిర్మాణంలో వాడే సిమెంటు,స్టీలు,ఇసుక,కంకర,మేస్త్రీ,కూలీల రేట్లు విపరీతంగా పెరిగినందున ప్రభుత్వం ఇచ్చే రూ.3 లక్షలు ఏమూలకూ సరిపోవన్నారు.అందుకనే గృహలక్ష్మీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను సవరించి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలివ్వాలని కోరారు.మండలంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు,వ్యవసాయ భూములు పంచాలని డిమాండ్ చేశారు.లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు తామే భూమి పంచుతామని,ఎంతటి త్యాగాలకైనా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు,రైతుసంఘం జిల్లా నాయకులు ఉప్పల కొమురయ్య,సమాచారహక్కు చట్టం కార్యకర్త యాదగిరి, నర్సయ్య,సత్తయ్య,యాదిరెడ్డి,ఎల్లయ్య,కుమార్,రమేష్,మహేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపానికి గురై యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవూర



కుటుంబ సభ్యుల గొడవతో మనస్తాపనికి గురై ఓగిరిజన యువతీ ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్త జయరాం తాండకు చెందిన ఖేతావత్ పాండుకు ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు ఇద్దరు కూతుర్లు వారికి పెండ్లి కూడా చేశాడు. రెండవ భార్య రాజీకి ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరి భార్యల మధ్య గత రెండు, మూడు నెలలుగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ 21 బుధవారం రాత్రి, గురువారం ఉదయం కూడా గొడవలు జరిగాయి. ఈ గొడవలో రెండవ భార్య కూతురు సంధ్య (18)ను మానసికంగా ఇబ్బంది పడేలా మొదటి భార్య కుటుంబ సభ్యులు చేశారు. దాంతో మనస్తాపని గురై ఈ నెల 22 తేదీన ఉదయం ఇంటివద్ద నుంచి పురుగుల మందు తీసుకొని చేను వద్దకు వెళ్లి తాగి అపస్మారక స్థిలోకి వెళ్ళింది. ఈవిషయాన్ని తెలుసుకున్న తల్లి పరుగున చేనువద్దకు వెళ్లి చూడగా అప్పటికే పురుగుల మందు తాగి పడిపోయి ఉంది. బంధువులు వెంటనే నాగార్జున సాగర్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఓవైసి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం11.30 గంటలకు మృతి చెందారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి రాజీ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రభించామని ఎస్ఐ పరమేష్ తెలిపారు.

జొన్నలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

సురభి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కొలనుపాక గ్రామంలో సంఘం చైర్మెన్ నాగరాజు పాడి రైతులకు ఆదివారం జొన్నలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు పోతుప్రవీణ్, బొంకూరి సంతోష్,మామిడాల భాను, మల్లసాయిలు, స్వామి టెస్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముదిరాజ్‌లను దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరుతూ ఆలేర్ పట్టణంలో ఆదివారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు.జీఎస్ఆర్ టీవీ ఛానల్ కెమెరామెన్ అజయ్ ముదిరాజ్‌పై దాడి చేయడం, దూషించి మాట్లాడడం, ముదిరాజ్ సమాజాన్ని, ముదిరాజ్‌లను అవమానించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముదిరాజ్ సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో ఆ సంఘం నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కట్టంగూర్

మండల కేంద్రంలోని సాందీపని ఉన్నత పాఠశాలలో 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పించిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి సాగర్, పొగుల రాములు, నర్సిరెడ్డి, బిక్షం, శాలి, పాండు, పద్మ పూర్వ విద్యార్థులు సుంకరబోయిన వేణు, చెరుకు నరేష్, నోముల ప్రశాంత్, శ్రీశైలం, ఇర్ఫాన్ విక్రం, రాజు, రాము,లావణ్య సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పారిశుధ్యకార్మికులను నియమించాలి

- విద్యార్థుల నమోదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో పరిశుద్ధ కార్మికులను వెంటనే నియమించాలని, విద్యార్థుల నమోదుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పారిశుద్ధ కార్మికులు లేకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలను పరిశుభ్రం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఇది చాలా శోచనీయమని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో అక్రమ డిప్యూటేషన్ల పేరుతో ఉపాధ్యాయుల్లో హడావుడి ప్రారంభమైందని, ఉపాధ్యాయులు ఎక్కువ ఉండి విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై, మొదట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో, ఆ తర్వాత మండలం, తర్వాత నియోజకవర్గంలో సర్దుబాటు చేయాలని, లేదంటే అక్రమంగా డిప్యూటేషన్లు వేస్తే పెద్ద ఎత్తున పోరాటాలు చేసి అడ్డుకుంటామని హెచ్చరించారు. మరొక రాష్ట్ర కార్యదర్శి జీ.నాగమణి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వచ్చేటట్లుగా కోర్టులో ఉన్న కేసులను ఉపసంహరణ కోసం ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని, బదిలీలు, పదోన్నతులు అనేవి కేవలం ఉపాధ్యాయుల కోసం కావని విద్యార్థుల భవిష్యత్తు కోసమేనని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలలు ప్రారంభం అయ్యి 15 రోజులు అయినప్పటికీ, సరైన మౌలిక సదుపాయాలు పాఠశాలల్లో లేవని, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చినట్లయితే, విద్యార్థులకు న్యాయం జరిగి ప్రభుత్వ పాఠశాలలు రక్షింపబడతాయని, కావున వెంటనే ప్రభుత్వం బదిలీల, ప్రమోషన్ల షెడ్యూలు విడుదల చేయాలని కోరారు. అనంతరం ఎవరెస్ట్ బెస్ క్యాంప్ అధిరోహించిన జిల్లా కార్యదర్శి విజయలక్ష్మిని జిల్లా కమిటీ సమావేశంలో అభినందించారు. అంతేకాకుండా కుటుంబ సంక్షేమనిధి జిల్లా కన్వీనర్‌గా గేర నర్సింహని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా బాధ్యులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీనివాసచారి, అరుణ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, శ్రీనివాస్ రెడ్డి, ఏకుల శ్రీనివాసు, రమాదేవి, విజయలక్ష్మి, ప్రచురణల కమిటీ కన్వీనర్ శ్యాంకుమార్, అకాడమిక్ కన్వీనర్ పగిడిపాటి నరసింహ, ఆడిట్ కమిటీ సభ్యులు పగిళ్ల సైదులు, వివిధ మండలాల బాధ్యులు నాగయ్య, జైపాల్, రమణ, ప్రభాకర్, సతీష్, బిక్కుమల్ల రాములు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు శివనేనిగూడెంలో ఓపెన్ డ్రెయినేజ్ పనులను ఆదివారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. అక్కడున్న కాంట్రాక్టర్‌తో పనిలో నాణ్యత పాటించాలని, డ్రెయినేజీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మేండే సైదులు, బొబ్బిలి బిక్షంరెడ్డి, రుద్రవరం యాదయ్య, కన్నెబోయిన శ్రీశైలం, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, దాసరి నరసింహ, కన్నెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ అధ్యాపకురాలు జ్యోతికి డాక్టరేట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మగాంధీ యూనివర్సిటీ అధ్యాపకురాలు సిహెచ్.జ్యోతి నల్లగొండ జిల్లా పోలీసుల్లో వృత్తిపరమైన స్వీయ ఒత్తిడి అవగాహన' అనే అంశంపై పరిశోధించి పరిశోధన ప త్రాన్నిన మర్పించినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం శనివారం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ అధ్యాపకురాలు ఆచార్య సీవీ.రంజిని పర్యవేక్షణలో ' సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన సిహెచ్.జ్యోతి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పానగల్లు కళాశాలలో ఎంబీఏ అభ్యసించి 2010 నుండి కాంట్రాక్ట్ ప్రాతిపదికన విశ్వవిద్యాలయంలో అధ్యాపకురాలుగా సేవలందిస్తున్నారు. నల్లగొండ జిల్లా పోలీసుల్లో వృత్తిపరమైన స్వీయ ఒత్తిడి అవగాహన అనే అంశంపై పరిశోధించి పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకుగాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డిజిపి అభిలాష బిస్త్‌కు తన ముఖ్య పరిశోధన అంశాలను జ్యోతి వివరించారు. పట్టా అందుకున్న సందర్భంగా మేనేజ్మెంట్ అధ్యాపకులు ఆచార్య అల్వాల రవి, ఆచార్య సరిత, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ లక్ష్మీప్రభ, డాక్టర్ సబీనా హెరాల్డ్, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

నీలగిరిలో కార్డన్ సెర్చ్

- 32 మంది అనుమానితులు, 24 ద్విచక్ర వాహనాలు, 20 సెల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు డీఎస్పీ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని సతీష్ నగర్‌లో పోలీస్ అధికారులు తమ సిబ్బందితో కలిసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గతంలో దొంగతనాలు చేసిన ఒక దొంగ, 32 మంది అనుమానితులను, అనుమతి పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు, 20 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్, వన్ టౌన్, మహిళ పోలీస్ స్టేషన్ సీఐలు పీఎన్డీ ప్రసాద్, రౌతు గోపి, ఆదిరెడ్డి, ఎస్సైలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కంచర్ల భాస్కర్‌రెడ్డి, సంపత్, సైదులు, సందీప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చిప్పలపల్లి గ్రామస్తుల ఔదార్యం



- రూ.85వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పోలోజు నరసింహచారి నాలుగు సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. పోలోజు నరసింహచారికి ఇద్దరు సంతానం, వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి చూడలేక గ్రామస్తులు తమకు తోచినంత చందా వేసుకుని రూ.85వేలను కుటుంబ సభ్యుల జీవనోపాధి కోసం అందజేశారు. ఆర్థిక సాయం చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వృద్ధ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



శేపూరి రవీందర్‌కు సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్, చిట్యాల మండలం మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్‌ను ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిల్లా నాయకులు ముడుసు బిక్షపతి, నార్కట్‌పల్లి మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్, మీడియా సెల్ కన్వీనర్ ఉయ్యాల లింగస్వామిగౌడ్, యువజన నాయకులు పాకల దినేష్, మర్రి హరీష్ రెడ్డి, వెంకన్న, నరసింహ, లింగయ్య, యాదయ్య, సందీప్, నవీన్, అశోక్, నాగరాజు, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

నవతెలంగాణ-నాంపల్లి

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరునికి అందాలని మునుగోడు నియోజకవర్గ మహనీయుల ఉత్సవ కమిటీ ఇన్‌చార్జి మలిగ యాదయ్య అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావు పూలే లాంటి ఎందరో మహనీయుల ఆశయాలను ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ కులమతాలకతీతంగా మహనీయుల అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ సందర్భంగా నాంపల్లి మండలం నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా గాదెపాక నాగరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల ఆశయాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నారపాక అంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర యాదవ్, గడ్డం గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ప్రభాకర్‌రెడ్డి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-నకిరేకల్

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన దుండిగల్ ఎస్సై ప్రభాకర్‌రెడ్డి కుటుంబానికి 2014 తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభాకర్‌రెడ్డి బ్యాచ్ మేట్స్ ఆదివారం ఆయన కుటుంబానికి హైదరాబాదు హయత్‌నగర్ నివాసంలో రూ. 25 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. రూ. 25 లక్షలలో రూ. 20 లక్షలు ప్రభాకర్‌రెడ్డి కూతురు అక్షయరెడ్డి పేరుపై మ్యూచువల్ ఫండ్స్ రూపంలో డిపాజిట్ చేయగా, మిగిలిన రూ. 5 లక్షలు ప్రభాకర్‌రెడ్డి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి బ్యాచ్ మేట్స్ ఉన్నారు.

డాక్టర్ మోదాల మల్లేష్‌కి సేవారత్న పురస్కారం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పోటీపరీక్షల నిపుణులు, పలు ఆంగ్ల, తెలుగు దినపత్రికల కాలమిస్ట్ డాక్టర్ మోదాల మల్లేష్‌కి తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలుగు వెలుగు జాతీయ విశిష్ట విద్య సేవారత్న పురస్కారంతో సత్కరించింది. డాక్టర్ మల్లేష్ పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యేవారికోసం పలు ఆంగ్ల, తెలుగు దినపత్రికలలో వందలాది విద్యాసంబంధిత వ్యాసాలు వ్రాయడంతో పాటు, డిగ్రీ విద్యార్థులు, పోటీపరీక్షార్థుల కోసం పుస్తకాలు వ్రాసారు. అంతేకాకుండా ఈయన పత్తిపంటలపై కాలానుగుణంగా కనిపించే కీటకాల వైవిధ్యంపై పరిశోధన చేశాడు. ఈయన పరిశోధన అంశాలు ప్రముఖ అంతర్జాతీయ, జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి. విద్యారంగంలో ఈయన కృషిని గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు పట్టణంలో జరిగిన జాతీయ సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం-2023 ను పురస్కరించుకుని జాతీయ విశిష్ట విద్య సేవా రత్న పురస్కారంతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మెన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్, అధ్యక్షులు బ్రహ్మశ్రీ మాచవరం గౌరీశంకరాచార్యులు పాల్గొన్నారు.



టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అంజయ్య

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన యాతాకుల అంజయ్యను రెండవసారి నియమించారు. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెక్కలి ఐలయ్య నియామక పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. తన నియామకానికి సహకరించిన భువనగిరి పార్లమెంటు కమిటీ అధ్యక్షులు కుందారపు కృష్ణాచారికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఇంటి స్థలం ఉన్న ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలి

- జూలై 3న కలెక్టరేట్ ముందు ధర్నా
- ప్రజా సంఘాల నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



రాష్ట్రంలో పాలిస్తున్న ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పేదల రాతలు మాత్రం మారడం లేదని ప్రజా సంఘాల నాయకులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాలు 2004కు ఉన్న ప్రభుత్వాలు ఇండ్ల స్థలాలను పంపిణీ చేశారు తప్ప తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో పేద ప్రజల ఓట్లు దన్నుకునేందుకు ఆశ చూపడమే తప్ప అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డబల్ బెడ్ రూమ్, మూడెకరాల భూమి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడమే తప్ప నేటికీ ఏ ఒక్క నిరుపేదకు అందించిన దాఖలాలు లేవని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసిన ప్రాంతాలలో అర్హులైన నిరుపేదలను గుర్తించి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇంటి స్థలం కలిగిన వారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించిన అవి ఇంటి నిర్మాణాలకు సరిపోవని చెప్పారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిమెంటు, ఇసుక, కంకర, వీటితోపాటు మేస్త్రి, కూలీలకు పెరిగిన ధరలకు అనుకూలంగా కనీసం రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను విస్మరిస్తే రాబోయే ఎన్నికలలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పేద ప్రజల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జులై 3న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ వద్ద నిర్వహించే ధర్నాకు వేలాదిమంది ప్రజాసంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మిర్యాల భరత్, సీఐటీయూ జిల్లా నాయకులు వరికుప్పల ముత్యాలు, యాస రాణి శ్రీను, మొగుదాల వెంకటేశం, వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్, వేముల లింగస్వామి, యాట యాదయ్య, వడ్లమూడి హనుమయ్య, యాసరాని శివ, యాట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-నకిరేకల్



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ.2.50 లక్షల మంజూరైన చెక్కులను అందజేశారు. కేతపల్లి మండలం కాసనగుడు గ్రామానికి చెందిన జై సంధ్య, కట్టంగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన డీ.ఎల్లయ్య, చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్ర పుష్పమ్మకు ఎల్‌ఓసీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం సహాయనిధి అందజేస్తుందన్నారు. ఆర్థిక స్తోమత లేని ప్రజలందరూ సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నకిరేకల్ పట్టణంలోని తిప్పర్తి రోడ్ మెయిన్ సెంటర్ నుండి చీమల గడ్డ పై ఓవర్ బ్రిడ్జి వరకు రూ. 2.70 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు.

ఆస్పత్రి నిర్మాణ పనుల పరిశీలన

నకిరేకల్ పట్టణంలో రూ.32 కోట్లతో నిర్మిస్తున్న వంద పడకల వైద్యశాల నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను కోరారు. ఆదివారం ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. గడువులోపు పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలి

- నేడు సహకార బ్యాంక్ ముందు ధర్నా
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండేపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రైతులు బ్యాంకులలో తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీ చేసి వారిని ఆదుకోవాలని కోరుతూ నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సహకార బ్యాంకు ముందు నిర్వహించే ధర్నా కరపత్రాలను ఆదివారం కతాల్‌గూడ, అక్కలాయగూడెంలలో రైతులను కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వస్తే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని, నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. ప్రభుత్వం మాఫీ చేస్తుందన్న ఆశతో ఉన్నారని, దీంతో బ్యాంకులలో వడ్డీలు రెట్టింపు అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందని, నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు రుణాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, మారగొని నగేష్, శాఖ కార్యదర్శి బచ్చగొని మల్లేష్, పనస చంద్రయ్య నాయకులు దండెంపల్లి యాదయ్య, బొమ్మ నాగరాజు, మారయ్య జెట్టి యాదయ్య, మారయ్య, అంజమ్మ,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పక్కా భవన నిర్మాణ స్థల పరిశీలన

నవతెలంగాణ-చండూర్

మునుగోడు నియోజకవర్గంలోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలకు పక్కా భవనం నిర్మాణం కోసం మండలంలోని ధోనిపాముల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని స్థానిక శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పాఠశాలకు స్వంత భవనం నిర్మాణం కోసం స్థల నిర్ధారణ చేసి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి త్వరితగదన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ తిరందాసు నర్మద, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కోడి వెంకన్న, దాసరి స్వామి, పర్సనబోయిన పాండు, భూతరాజు దశరథ, గాజనబోయిన చంద్రయ్య, జాల వెంకన్న తదితరులు ఉన్నారు.

తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూర్



మండల పరిసర ప్రాంతాల ప్రజలకు, రోగులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అత్యవసర కేసులు, ఇతర ప్రమాదలా కేసులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా చండూర్‌లోనే అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం హాస్పిటల్ నిర్వాకులు వచ్చిన ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నపర్తి శేఖర్, మంచుకొండ సంజయ్, కీర్తి సంజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబొయిన వెంకన్న పట్టణ అధ్యక్షులు బూతురాజు దశరథ, సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ శ్రవణ్‌కుమార్, నీలకంఠస్వామి, కొండబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు బీసీబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ప్రభుత్వం బీసీలకు బీసీ బంధు ఇవ్వాలని బీసీ సంఘం కో కన్వీనర్ జటంగి వెంకట నరసయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో బీసీ బలగం తెలంగాణ రాష్ట్రం కరపత్రం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. బీసీలకు పార్లమెంట్ అసెంబ్లీ సీట్లలో 50 శాతం, అన్ని పార్టీలు కేటాయించాలని, బీసీలకు బీసీ బందు ఇవ్వాలని, ప్రతి ఒక బీసీ కుటుంబానికి రూ.5 లక్షల బీసీ బందు తక్షణమే ప్రకటించాలన్నారు. బీసీ కుల గణన చేపట్టాలని, ఖాళీ స్థలం ఉన్న అర్హులైన బీసీలందరికీ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, సబ్సిడీ గొర్రెల పథకం వాటా ధనం లేకుండా రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, కౌన్సిలర్లకు పెన్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజవర్గం బీసీ సంఘం చైర్మెన్ కోట శ్రీనివాసరావు, మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీయాదవ్, నోముల జనార్ధన్, ఎంపీటీసీ మాధవరం, మాచర్ల శ్రీనివాస్, పావురాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాల

గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సంఘటన ఆదివారం మండల పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై శ్రీ హనుమాన్ గుడి సమీపాన గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 50 హైదరాబాద్ నుండి విజయవాడ వైపు నడుచు కుంటూ వెళ్లుతున్న వ్యక్తిని వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోవడంతో మృతుని శరీరం నుజ్జు నుజ్జు అయి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

తులసిచందుపై మతోన్మాదుల బెదిరింపులను ఖండించండి : సీఐటీయూ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



స్వతంత్ర జర్నలిస్ట్, సామాజిక విశ్లేషకురాలు తులసి చందుకు ఫోను చేసి చంపుతామని బెదిరిస్తున్న ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల చర్యలను సీఐటీయూ ఖండిస్తున్నదని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలిపారు. ఆదివారం దొడ్డి కోమరయ్య భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వతంత్ర జర్నలిస్టుగా మతోన్మాదం, మనువాద ఆగడాలు, అరాచకాలను ప్రశ్నిస్తూ దేశంలో శాంతి మతసామరస్యాలను పెంపొందించాలనే దృఢ సంకల్పంతో అనేక సామాజిక మాధ్యమాలలో విశ్లేషణలు చేస్తున్న తులసి చంద్‌పై బెదిరింపులకు పాల్పడటం అప్రజాస్వామికమని, ఆమెను చంపుతామని బెదిరింపులకు పాల్పడడం ఆటవిక చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తులసి చందుకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆమెకి ఏ ప్రాణ హాని జరిగినా రాష్ట్రంలోని ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలు బాధ్యత వహించాల్సి ఉంటుందనీ హెచ్చరించారు. యువ మేధావిని, విశ్లేషకురాలికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. ఒక వ్యక్తి భావవ్యక్తీకరణను అడ్డుకోవడం రాజ్యాంగ, ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమేనని చెప్పారు. తులసి చందుకు సీఐటీయూ పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు. బెదిరింపులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తులసి చందుకు కార్మిక వర్గం, ప్రజలు సంఘీభావంగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివొజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్య సూత్రాలను పాటించండి

- నకిరేకల్ ఐఎంఏ అధ్యక్షులు రాపోలు రఘునందన్

నవతెలంగాణ-కట్టంగూరు



ప్రజలు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ అనారోగ్య బారిన పడకుండా చూసుకోవాలని నకిరేకల్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్ సూచించారు. ఆదివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఐఎంఏ పిలుపుమేరకు రండి పల్లెలకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత సేవలు అందజేస్తున్నట్లు వివరించారు. శిబిరంలో ప్రజలకు ఆరోగ్యం పై అవగాహనతో పాటు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి గౌతంరెడ్డి, కోశాధికారి పూర్ణచందర్, ఉపాధ్యక్షులు శ్రీనాథ నాయుడు, సహాయ కార్యదర్శి సోమ సంతోష్, రవి కిరణ్, రాకేష్, రమేష్ కుమార్, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు రాపోలు మంజుల, కే.సుష్మ, జీ.వెంకటరమణ, సోమ, సుశ్రుత, శ్రీ భవ్య సుష్మ, గ్రామ సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ గీత పాల్గొన్నారు.

రైతుల పట్ల ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యక్షంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వాలు పరోక్షంగా మాత్రం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దీర్ఘకాలిక ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయాలన్నారు. ఈ విషయమై ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయనున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలలో రాణించాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బొల్లం కల్యాణ్

నవతెలంగాణ-కోదాదరూరల్



యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బొల్లం కళ్యాణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన రంగశెట్టి రంగారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు, కౌన్సిలర్ ఎస్‌కే.మదార్, నిరంజన్‌రెడ్డి, కాజాభాయ్, శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రావు, రామారావు, పంది తిరపయ్య, పాముల భాస్కర్, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

తల్లి తండ్రులను వేధించటం మానుకొని వారిని మరింత ప్రేమగా చూసుకోవాలని వయో వృద్ధుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి అన్నారు. వయో వృద్ధుల వేధింపుల అవగాహన వారోత్సవాల సందర్భంగా ఆదివారం మునగాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి మార్గదర్శకులుగా ఉన్న పెద్దలను పిల్లలు విస్మరించవద్దని చెప్పారు. తల్లి తండ్రుల పోషణ పిల్లల కనీస బాధ్యతని తెలిపారు. జిల్లాలో డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. వయో వృద్ధులకు ఉచిత బస్సు, రైలు పాస్‌లతో పాటు ఉచిత ఆరోగ్య భీమా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ఐ లోకేష్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి ముస్కుల గోవిందరెడ్డి, జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నాగిరెడ్డి విజయమ్మ, వుప్పుల పిచ్చమ్మ, లింగారెడ్డి, ఆరె వెంకటరెడ్డి, ఎలకా జానిరెడ్డి, బిక్షారెడ్డి, పాల్గొన్నారు.

వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సేవలు మరువలేనివి

- జిల్లా గవర్నర్ రామకృష్ణ

నవతెలంగాణ-నాగారం

సమాజంలో పేద ప్రజలకు వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ చేస్తున్న సేవలు మరువలేనివని జిల్లా గవర్నర్ రామకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగ భవనంలో వాసవి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వాసవి మాత ప్రార్థన చేసి పేద మహిళలకు చీరలు, వ్యవసాయదారులకు పారా, తట్ట, బియ్యం, మోడల్ స్కూల్ పాఠశాలకు బెంచీలు బహుకరించారు. అనంతరం శాలువాలతో అతిథులను సన్మానించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వాసవి మాత కృపతో పేద ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిలు వెంకటరమణ, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ఓరుగంటి సత్యనారాయణ, బండారు విజయ దయాకర్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, భవన నిర్మాణ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ట్రెజరర్ తల్లాడ వెంకన్న, ఈగ శ్రీను, తల్లాడ కేదారి, బుద్ధ వీరన్న, బండారు నాగన్న, మహిళా అధ్యక్షురాలు సూర్య కళ, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పశువులను తరలిస్తున్న కంటైనర్ స్వాధీనం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్ వద్ద కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న 38 పశువులను రూరల్ పోలీసులు పట్టుకున్న సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు డిసిఎం కంటైనర్‌లో 38 ఆవులను తరలిస్తుండగా పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆవులను హైదరాబాదులోని గోశాలకు తరలిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ గోవు నిరోధక చట్టం, జీవ హింస నిరోధక చట్టం కింద నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు.

సేవా గుణానికి కేరాఫ్ అడ్రస్ తిరుమలగిరి లయన్స్ క్లబ్

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ సేవలు చాలా ఉత్తమమైనవని, మీరు చేసిన సేవలు మర్చిపోలేమంటూ ఆపద ఉంది అంటే మేము ఉన్నామంటూ ముందుకొచ్చిన తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ సిబ్బందిని కొనియాడిన సంఘటన తిరుమలగిరి మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది.శుక్రవారం రాత్రి ఒంటిగంటకు భద్రాద్రి కొత్తగూడానికి చెందిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ జియాల్టి కోఆర్డినేటర్ ఆవుల గోపాలరావు కుటుంబసమేతంగా హైదరాబాద్‌లో జరిగిన ఫంక్షన్‌కు హాజరై తిరుగు ప్రయాణంలో తిరుమలగిరి మండలం తొండ సమీపానికి రాగానే కారు టైర్లు రెండు ఒకేసారి పంచరై కారు పక్కకు వెళ్ళిపోయింది.వెంటనే ఆయన క్లబ్ రీజియన్ చైర్మెన్ రేగూరి వెంకన్నకు ఫోన్ చేయగా అతను తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్యకు ఫోన్ చేశారు.వెంటనే స్పందించిన అధ్యక్షులు రామచంద్రయ్య కార్యదర్శి ఐత శ్రీనివాసులను తీసుకొని రాత్రి రెండు గంటల ప్రాంతంలో ఆ ప్రాంతానికి వెళ్లి రెండు టైర్లను సరి చేయించి వారిని సురక్షితంగా పంపించేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరెవరో తెలియకపోయినా ఇంత రాత్రి వచ్చి మాకు సేవలందించి మమ్ములను సురక్షితంగా పంపుతున్నారు.అంటూ సేవా గుణానికి కేరాఫ్ అడ్రస్ లయన్స్ క్లబ్ అంటూ మీరు చేసిన సేవలు మర్చిపోలేమంటూ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రగతి నివేదన సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నాగారం

ఈనెల 29న తిరుమలగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రగతి నివేదన సభకు మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి వస్తున్నట్టు తెలిపారు. సభకు వెళ్లేవారు ప్రతి గ్రామం నుండి నాగారం మండల కేంద్రానికి కార్యకర్తల అభిమానులు వచ్చి ప్రగతి నివేదన సభకు భారీ ర్యాలీగా వెళ్లాలని సూచించారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యరాల రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పొదిల రమేష్, కేశగాని అంజయ్య, చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్, చిప్పలపల్లి సోమయ్య, బోయిని లింగమల్లు, తీగుళ్ల ప్రశాంత్, బిల్లా సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పఠనోత్సవాన్ని నిర్వహించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈ నెల 26 నుంచి జులై 31 వరకు అన్ని పాఠశాలల్లో పఠనోత్సవాన్ని నిర్వహించాలని డివిజన్ ఎంఈఓ ఎండి.సలీం షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు రోజూ ప్రతి తరగతికి ఒక పీరియడ్‌ను పఠనానికి కేటాయించాలని, విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈమేరకు ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయుడు బోధనలో అంతర్భాగంగా పిల్లలతో పాఠ్యాంశాన్ని 10 నిమిషాలపాటు బాహ్య పఠనం(పెద్దగా చదవడం) చేయించాలని, కీలక పదాలను నల్లబల్లపై రాయాలని సూచించారు. రోజూ గ్రంథాలయంలోని పుస్తకాలను చదవడానికి ఒక పీరియడ్ కేటాయించాలని తెలిపారు. వారంలో మూడు రోజులు మాతృభాషవి, మరో మూడు రోజులు ఆంగ్ల భాషలోని కథల పుస్తకాలను చదివించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాటించాలని సూచించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని రామాపురంకు చెందిన మొండె నాగరాజు(35) యాదవకులస్తుడు.వివాహమైంది.ఇతనికి ఇద్దరు కూతుర్లు. ఇతను ఈ మధ్య ఏమి పని చేయకుండా, ఇంటి వద్దనే ఉంటూ తాగుడికి బానిసై ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి స్పృహ తప్పి పడిపోగా, వెంటనే 108లో మిర్యాలగడలో ఏరియాస్పత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు.చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు.మృతుని తల్లి మెండె ఆదెమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై నవీన్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ధరణి పేరుతో మోసం

- కాంగ్రెస్ శాసనసభపక్ష (సీఎల్పీ) నేత మల్లుభట్టి విక్రమార్క

నవతెలంగాణ-సూర్యాపేట



రానున్న అసెంబ్లీఎన్నికలలో కాంగ్రెస్ 100 సీట్లను గెలిచి రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని కాంగ్రెస్ శాసనసభపక్ష (సీఎల్పీ) నేత మల్లుభట్టి విక్రమార్క అన్నారు.బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర సూర్యాపేటకు చేరుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక అంతటి విజయ్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్‌ను ఓడగొట్టడానికి ప్రజలు ఎన్నికలు ఎప్పుడూ వస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారని తెలిపారు.ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలోపడి పూర్తిగా నలిగి పోతుందని విమర్శించారు. అదేవిధంగా ధరణి పేరుతో దొంగ సైటును తీసుకొచ్చి ప్రజలను నానా రకాలైన ఇబ్బందులు పెడుతుందని ధ్వజమెత్తారు. ప్రజలు భూమిని కోల్పోతున్నామని గగ్గోలు పెడుతున్న ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకొని పరిస్థితిలో ఉందని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగం చేయలేనని వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని వెనుదిరిగిన సోమేశ్‌కుమార్‌ను తెలంగాణలో మళ్లీ ఏవిధంగా బాధ్యతలు చేపట్టారని ఆయన ప్రశ్నించారు.ఉమ్మడి స్వలాభం కోసం ధరణి పేరుతో కేసీఆర్,సోమేశ్ కుమార్‌లు దోచుకుంటున్నారని ఆరోపించారు.ఇందులో సూత్రధారిగా సోమేశ్‌కుమార్ పాత్రధారిగా కేసీఆర్ వ్యవహరిస్తూ పేద రైతుల భూములను కొల్లగొడుతూ ధరణి పేరుతో రైతులను నిలువునా ముంచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘనత గ్రామగ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలను తాగుబోతులుగా మార్చారని ఆరోపించారు.ఉమ్మడి జిల్లాలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేపట్టిన భద్రాద్రి, యాదాద్రి ప్రాజెక్టులు ఇంత వరకు పూర్తిచేయలేదని, ఇంకెన్ని సంవత్సరాలు అయినా వాటిని పూర్తి చేయలేరని విమర్శించారు.24 గంటలు విద్యుత్ ఇస్తున్నమని చెబుతున్న కేసీఆర్, జగదీశ్‌రెడ్డిలు గతంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్లాంట్లతోటే విద్యుత్‌ను సరఫరా చేస్తూ గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపు కుంటున్నారన్నారని ధ్వజమెత్తారు. మంత్రి నిజాయితీ పరుడైతే తాను అడిగే ప్రశ్నలకు పరోక్షంగా కానీ, ప్రత్యక్షంగా కానీ ముక్కుసూటిగా సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్న దశలో రూ.కోట్ల ఆస్తులు అమ్ముకొని ప్రజలకు సేవచేస్తే నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలు, మంత్రులు వందల ఎకరాల ఆస్తులు కూడగట్టుకుని రూ.వేలకోట్లు వెనకేసుకున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా సూర్యాపేట గడ్డ త్యాగాల గడ్డ అని, తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కీలక పాత్రను సూర్యాపేట ప్రజలు పోషించారని కొనియాడారు. ఈ సమావేశంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, నల్లగొండ పార్లమెంటరీ ఇన్‌చార్జి నిరంజన్, సినీ నిర్మాత బండ్ల గణేష్, టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి, పీపుల్స్ మార్చ్ కన్వీనర్ అబ్దుల్లా, అధికార ప్రతినిధులు జ్ఞానసుందర్, వెంకన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

జూలై 7న మహాధర్నా

- భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్క సోమయ్యగౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో కార్మిక శాఖ అధికారుల నిర్లక్ష్యంతో భవన మరియు ఇతర నిర్మాణ రంగా కార్మికులకు అన్యాయం జరుగుతుందని వెల్ఫేర్ బోర్డు దరఖాస్తు చేసుకున్న వేల క్లయిమ్స్ పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని దీనికి నిరసనగా జులై 7 కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంతుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో రెండు కార్మిక శాఖ కార్యాలయాలు ఉన్నాయని ఇవి విచ్చలవిడిగా దళారులకు,అవినీతిపరులకు అడ్డాగా కార్యాలయాలు నిలుస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు ఉన్నతాధికారుల దృష్టికి పలుసార్లు తీసుకువెళ్లి సాక్షాలతో పలు వినతిపత్రాలు ఇచ్చినా,ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడం మూలంగా కార్మిక శాఖ అధికారులు కార్యాలయాల సిబ్బంది వైఖరి మారడం లేదని విమర్శించారు.ఇలాంటి పరిస్థితులలో కార్మికులంతా ఏకమై జులై 7న కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.దీనిపై సమగ్ర విచారణ జరిపి అవినీతి అధికారులను వారి సిబ్బందిని సస్పెండ్ చేయాలని పెండింగ్ క్లయిమ్స్‌ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాంబాబు,నెమ్మాది వెంకటేశ్వర్లు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి లకావత్ బాలాజీ నాయక్,సోమపంగు రేణుక, జెడ్.సుజాత,జిల్లా కమిటీ సభ్యులు షేక్ సత్తార్, మాగి లింగయ్య,ఉపతల వెంకన్న, జంజనం కోటేశ్వరరావు, ఒగ్గు సైదులు, వేముల రాములు, గంట వెంకన్న, మల్లెపాక నగేష్, సోమపంగువీరబాబు, రమేష్, శేఖర్,అజయ్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

29కి ప్రగతి నివేదన సభ వాయిదా

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 27న జరగాల్సిన తుంగతుర్తి ప్రగతి నివేదన సభ కొన్ని అనివార్య కారణాలవల్ల ఈనెల29వ తేదీకి మార్చినట్టు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు గ్రామ గ్రామాల నుంచి తరలివచ్చి సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా ఈ భారీ బహిరంగసభకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరవుతారన్నారు.

వైద్య సేవల్లో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకం

నవతెలంగాణ-అర్వపల్లి

పట్టణ ప్రాంతాలకు దూరంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందించడంలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల పాత్ర కీలకమైనదని ప్రముఖ వైద్య నిపుణులు, తెలంగాణ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఊర రామూర్తి యాదవ్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఆర్గనైజర్ డాక్టర్ జేరిపోతుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీలు ప్రభాకర్, విజయ్, బారీ అశోక్‌యాదవ్, కిరణ్, ఉపసర్పంచ్ వల్లాల రమేష్,గజ్జి శంకర్, ఎల్లంరాజు, వేల్పుల రమేష్, శ్రీనివాస్, రవీందర్, కొమ్ము విజయ్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు సహకరించండి

- రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



అక్టోబర్ మాసంలో దసరా సెలవులలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఆర్థికంగా, హార్థికంగా సహకరించాలని రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య కోరారు.జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కాకతీయ హైస్కూల్‌లో జరిగిన మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరిస్తూ జాతకాలను, భూతతాంత్రిక విద్య లాంటి అశాస్త్రీయ భావనలను చొప్పిస్తూ డార్విన్ పరిణామం లాంటి శాస్త్రీయఅంశాలను తొలగిస్తూ మధ్యయుగాలకు భారతదేశాన్ని తీసుకుపోతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల దశాబ్ది ఉత్సవాలు జరుపుతూ గొప్పలు చెప్పుకోవడమే తప్ప విద్యారంగానికి ప్రయోజనం జరుగలేదన్నారు.జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు,ప్రమోషన్లు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.పెండింగ్ బిల్లులు అందక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మన ఊరు- మన బడి పనులు జరుగుతున్న పాఠశాలలు పనులు అర్ధాంతరంగా ఆగి పోయి విద్యార్థులకు మునుపటి కంటే అసౌకర్యంగా తయారు అయినాయన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ.రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.దశరథరామారావు, కె.యోగానంద్,జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనంద్‌భాస్కర్,జిల్లా కార్యదర్శులు బి.క్రాంతికుమార్, టి.ప్రభాకర్,ఆడిట్ కమిటీ సభ్యులు జి.రాజశేఖర్, ఏ.రామకృష్ణ సీనియర్ నాయకులు చర్లపల్లివెంకటయ్య కె.వెంకటరెడ్డి, ఎన్.వీరయ్య, జె.అబ్రహం, ఆర్.సుధాకర్, పి.కోటయ్య, ఎన్.పరమేష్, ఎస్.విజయ్‌కుమార్, జి.రాములు, బి.దేవేందర్,మిర్యాల మధు,వై. చంద్రశేఖర్‌రెడ్డి,అనంతుల వెంకన్న, రాంసింగ్, ఎం.జానయ్య,బి.వెంకటేశ్వర్లు, పి.నర్సింహాచారి,కె. అరుణ తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు బుడిగే వెంకటేశ్వర్లు (57) అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందారు.ఆయన పార్థివదేహాన్ని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఆర్.రవీందర్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడిగ వెంకటేశ్వర్లు గరిడేపల్లి మండలం తుంబాయ్‌గడ్డ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్నారని తెలిపారు.యూటీఎఫ్ సీనియర్ సభ్యులుగా సేవలందించారన్నారు.ఆయన మృతి సంఘానికి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ గరిడేపల్లి నాయకులు వై.సైదిరెడ్డి,బసవకోటేశ్వరరావు, నేరేడుచర్ల నాయకులు వై కృష్ణయ్య, బుడిగ అక్కయ్య సీనియర్ నాయకులు నాగండ్ల.నర్సింహారావు, బి.వెంకటనర్సయ్య, గోనె రామారావు,బండావత్ సైదులునాయక్, బుడిగ పిచ్చయ్య, శ్రీనివాస్, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేశ్, రైతుసంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకై కృషి చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం

ఉస్తెల వీరారెడ్డి ఆశయ సాధనకై కృషి చేయాలని సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సిపిఐ సీనియర్ నాయకులు ఉస్తేల వీరారెడ్డి 5వ వర్ధంతిని చింతలపాలెం మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనంలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. భావితరాలకు స్ఫూర్తి కమ్యూనిస్టు నాయకుడు ఉస్తెల వీరారెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషిచేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, చింతలపాలెం మండల కార్యదర్శి చింతిరాల రవి, మేళ్లచెరువు మండల కార్యదర్శి పాపిరెడ్డి, మండల నాయకులు షేక్ జియాలుద్దీన్, చిత్తలూరి వీరబాబు, భుక్య రామారావు, గొంగరెడ్డి వెంకటరెడ్డి, భీమిశెట్టి సత్యం, చింతలచెరువు కొండలు, శ్రీను, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రానున్నది బహుజన రాజ్యమే

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణకేంద్రంలో పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో 14 వ వార్డుకు చెందిన బీసీ యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు.వీరికి జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లోన్లని చెప్పి ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఈరోజు ఆగమైందన్నారు.పార్టీలో చేరిన వారిలో ఉప్పతల నవీన్, వేములనవీన్, వేముల రవి, గుంజ నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి,మండల అధ్యక్షులు పెద్దపంగ సురేష్‌బాబు, మండల ఉపాధ్యక్షలు లోడంగి గోవర్ధన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలఉగ్రనరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఉస్మానియా ఉద్యమ కెరటం గాదరి కిశోరన్న

- తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

నవతెలంగాణ-తుంగతుర్తి



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నది.చరిత్రలో ఇంత సుదీర్ఘకాలం నడిచిన ఉద్యమం మరొకటి లేదు.తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధనకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది అనడంలో సందేహం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన యువకులు, త్యాగధనులకు సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారు.అందులో భాగంగానే శ్రీకాంత్‌చారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ ఇచ్చి ఆదుకున్నది.లిఅభివృద్ధిలో అగ్రగామి తెలంగాణ రాష్ట్రం.బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఆత్మగౌరవంతో ఉద్యమించిన నాయకులు గాదరి కిషోర్‌కుమార్‌ని పార్టీ అధినేత కేసీఆర్ గుర్తించి చట్టసభల్లో నిలబడడానికి అవకాశమిచ్చారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు దీవెనలతో శాసనసభ్యుడిగా గెలుపొంది 60 ఏండ్లలో సాధించని అభివృద్ధిని దశాబ్ద కాలంలోనే పూర్తి చేశారు.

కాళేశ్వరం జలాలు జిల్లాకు వరం

నియోజకవర్గంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాల ద్వారా చెరువులను కుంటలను నింపి బీడు భూములను సస్యశ్యామలం చేశారు. వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి.విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని గమనించిన ముఖ్యమంత్రి ఎన్నో గురుకులాలను ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధన అందిస్తుంది.9 ఏండ్లకాలంలోనే రూ.5000 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కిషోర్‌కుమార్‌దే.50,000 మందికి ఆసరా పింఛన్లు, 12,000 మందికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్,9000 మందికి కేసీఆర్ కిట్లు, దళితబంధు పైలెట్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి 2500 మందికి దళితబంధు అందించి దళితుల అభ్యున్నతికి కృషి చేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి కమ్యూనిటీ హాల్స్, దేవాలయాల అభివృద్ధికి, పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన ఘనత స్థానిక ఎమ్మెల్యేది. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తున్న గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేస్తున్నారు.నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్న, నియోజకవర్గ అభివృద్ధి జరగాలన్న ,నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడోసారి గాదరి కిషోర్ కుమార్ ను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

అభివృద్ధి బాటలో తుంగతుర్తి నియోజకవర్గం

సమైక్య పాలనలో దశాబ్దాల తరబడి వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం నేడు సీఎం కేసీఆర్ ఆలోచన విధానం, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కృషితో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నది.ప్రధానంగా తుంగతుర్తి నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారు.డాక్టర్ కిషోర్‌కుమార్ రెండోసారి ఎమ్మెల్యేగా అయిన తర్వాత విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి వేలకోట్ల రూపాయలు నియోజకవర్గానికి వచ్చేలా కృషి చేస్తున్నారు.ఈ క్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో హెల్త్ సెంటర్లు,పల్లె దవాఖానలను ఏర్పాటు చేశారు. 2018లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తుంగతుర్తికి ఏరియాస్పత్రిని రూ.45 కోట్లతో, 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం హత్య రాజకీయాలతో రక్తపుటేరులు పారేవి.బీడుభూములతో పంటలు పండించలేని దీనస్థితిలో నియోజకవర్గ ప్రజలు వలసలకు వెళ్లేవారు.నేడు నియోజకవర్గం ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా ప్రశాంతవాతావరణంలో కాళేశ్వరం జలాలతో బీడుభూములు పచ్చని పైర్లు పొలాలతో విలసిల్లుతున్నది.వలసలు పూర్తిగా తగ్గడం జరిగింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో నూతన సంక్షేమపథకాలు అమలు చేసిన బీఆర్ఎస్. రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలన్న సంక్షేమ పథకాలు అందరికీ న్యాయబద్ధంగా అందాలన్న కేసీఆర్‌పాలన తప్పనిసరి.100 సీట్లు గెలిచి అధికారంలోకి రావడం ఖాయం.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని చిత్తాపురం గ్రామంలో ఇటీవల కందుల పెద్దభిక్షం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అందించిన రూ.15 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లబోలు నర్సింహ,ఏనుగు రాంరెడ్డి,తుమ్మల ధర్మారెడ్డి, కొంతం శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువులో విషం కలిపిన గుర్తు తెలియని దుండగులు

- పరిశీలించిన ఎస్సై, వెటర్నరీ డాక్టర్

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్ తన సొంత వ్యవసాయ భూమిలో చేపల చెరువు తవ్వించి చేపలు పెంచుచున్నారు.అవి కొంత గవర్నమెంట్ ఇచ్చినవి కొన్ని సొంతంగా కొనుకొచ్చినవి మొత్తం రూ.10 లక్షల చేపపిల్లలు పెంచుతున్నారు. అవి సుమారు అరకిలో,ముప్పావు కిలో సైజు ఉండగా వాటిని చూసి జీర్ణించుకోలేని దుండగులు కక్ష కట్టి శనివారం రాత్రి సుమారు 10 ,12 గంటల సమయంలో విష పురితమైన మందును కలిపారు అని, ఇంతకు ముందు కూడా పోసినట్టు బాధితుడు తెలిపారు.బాధితులు తెలిపిన



వివరాల ప్రకారం.. ఎస్సై ఉదయ్‌కిరణ్, వెటర్నరీ డాక్టర్ నవీన్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న హుటాహుటిన అక్కడికి చేరుకుని పరిశీలించారు.ఎస్సై ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ బాధితుడి వివరాల ప్రకారం దర్యాప్తు చేసి వివరాలను తెలుసుకుంటామని హామీ ఇచ్చారు.మనం మానవులం మనం తినే అన్నంలో మన్ను పోసుకుంటమా అని గుర్తు చేశారు.వీరితో పాటు మాజీ సర్పంచ్ మంటిపల్లి లింగయ్య ,ఉప సర్పంచ్ మంటిపల్లి రామచంద్రు, వార్డ్ మెంబర్ లోడే యాదగిరి, కడెం సోమయ్య, అర్జున్, తిరుమలేష్, ఉడుగు యాదగిరి తదితరులు వున్నారు.

మునుగోడు అభివృద్ధే లక్ష్యం



- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ హామీ మేరకు మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులో రూ.3.75 కోట్ల నిధులతో నిర్మించనున్న డ్రయినేజీ నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అదేవిధంగా రూ.50 కోట్లతో ఏర్పాటుచేస్తున్న సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణపనులను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణపనులు నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీలను విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నెరవేర్చుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్, సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఉష్కాగుల శ్రీను, తాడూరి పరమేశ్, ఉడుగు రమేశ్‌గౌడ్, ఎంఎస్.గౌడ్, వర్కాల రవి పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

అర్హులైన పేదలందరికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలను మంజూరుచేయాలని డిమాండ్‌చేస్తూ నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని పీపల్‌పహడ్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పేదల ఇండ్లను ఆయన పరిశీలించారు.అనంతరం కరపత్రాలు పంపిణీచేసి మాట్లాడారు.తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లవుతున్నా పేదల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు.అర్హులైన వారందరికి ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మికసంఘం మండలకార్యదర్శి బొజ్జ బాలయ్య, నాయకులు బోయ యాదయ్య, శంకరయ్య, యాదమ్మ, సత్తమ్మ, పారిజాత పాల్గొన్నారు.



వికలాంగులకు సామాజిక భద్రత పింఛన్ రూ.10 వేలకు పెంచాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్

వికలాంగులకు సామాజిక భద్రత పింఛన్‌ను రూ.10వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్‌చేశారు.ఆదివారం మండలపరిధిలోని జైకేసారం, కుంట్లగూడెం గ్రామాల్లో ఆ సంఘం సమావేశం రాగీరు యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ జులై 10 ఢిల్లీలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యావసరవస్తువుల ధరలు పెరుగుతుండడంతో చాలీచాలని



పింఛన్ డబ్బులతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం పదివేల రూపాయల పింఛన్ అందించి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన వికలాంగులకు ఇంటిస్థలంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో తూర్పింటి శంకరమ్మ, బొంతల యాదయ్య, పెడకంటి చంద్రమ్మ, గువ్వల చంద్రకళ, బందెల నర్సింహా, బోగ వెంకటేశం, బుడ్డ అంజనేయులు పాల్గొన్నారు.

పాలసెంటర్ చైర్మెన్‌గా సోమిరెడ్డి ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని బైరంనగరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడిగా దొంతిరి సోమిరెడ్డి 12 వ సారి ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు.డైరెక్టర్లుగా మహేందర్, విమలమ్మ ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారి మామిడాల అంజయ్య ఎన్నిక కాబడిన నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ 12 ఏండ్లుగా ఏకగ్రీవంగా నా ఎన్నికలకు సహకరిస్తున్న పాడి రైతులకు సంఘం డైరెక్టర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాడి రైతుల సంక్షేమ కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తారని తెలిపారు.పాడి రైతులకు వెన్నశాతం నమోదులో గాని, పాలపరిమాణం విషయంలోగాని తేడాలు లేకుండా పాలబిల్లుల చెల్లింపులు జరిగేలా సంఘం సిబ్బంది చూసుకోవాలని సూచించారు.అనంతరం పాడిరైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ మున్సిపాలిటీ రెండోవార్డు సాయిగూడెంలో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య పలు కుటుంబాలను పరామర్శించారు.వివిధ కారణాలతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం చేసి మనోధైర్యం నింపారు.అనంతరం సాయిగూడెంలో వివిధ పార్టీల నుండి సుమారు 100 మంది కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో చేస్తున్న సేవలను చూసి,తెలంగాణలో ఆలేరులో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పార్టీలో చేరినట్టు తెలిపారు.



ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలివ్వాలి

- ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్



ఇండ్ల స్థలాలు ఉండి నిర్మించుకోలేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు ఆదివారం బీబీనగర్ మండలకేంద్రంలోని ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.లెక్కలే ఆస్తిగా పలుకుతున్నాం, పేదలకు ఉండడానికి ఇండ్లు లేక స్థలంకొని కట్టుకునే స్థోమతలేక అద్దె ఇంట్లో ఉంటూ అద్దెలు చెల్లించలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఏ పార్టీ అధికారం చేపట్టినా పేదలకు మాత్రం ఇళ్ళ, స్థలాలు పరిస్థితి లేదని విమర్శించారు.ఎన్నికలకు ముందు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టాక ప్రభుత్వాలు ఇచ్చిన హామీని విస్మరిస్తున్నారని విమర్శించారు.75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో పేదలకు ఉండడానికి ఇంటి స్థలం, కుటుంబ పోషణ కోసం సాగుభూమి, చనిపోతే బొంద పెట్టడానికి స్థలం లేదని దుస్థితి ఉందన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అందరికీ డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి 9 ఏండ్ల కాలంలో కొందరికే ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పేరుతో ఇంటి నిర్మాణానికి రూ.మూడులక్షలు ఇస్తానంటుందని, కానీ రూ.10 లక్షల ఖర్చవుతుందన్నారు.ఇండ్లు, స్థలాల కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం సోమవారం తహసీల్దార్ కార్యాలయంఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండారి శ్రీరాములు. పొట్టయాదమ్మ, ఎల్లాంల సత్యనారాయణ, టంటం వెంకటేష్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద వ్యతిరేక పోరాటంతో నెరవేరనున్న అమరుల ఆశయాలు

- రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కేంద్రంలోని బీజేపీ అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడడంతోనే అమరుల ఆశయాలు నెరవేరుతాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం మండలంలోని గుజ్జ గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరులు కుకుడాల రంగారెడ్డి,దొడ దేవిరెడ్డి,మంగ నరసింహ,రంగశెట్టి సత్యం,దోటి వెంకయ్య,రంగిశెట్టి రాములు,



మల్లారెడ్డి వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో హిందూ ముస్లిముల మధ్య విద్వేషాలు సృష్టించి హింసను ప్రేరేపిస్తుందన్నారు.హింస ద్వారానే తన రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు.కేంద్రంలోని బీజేపీ వల్ల రాజ్యాంగానికి లౌకిక విధానానికి ప్రమాదం ఏర్పడిందన్నారు.బీజేపీ తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆయా రాష్ట్రాల రైతులు సంవత్సరాలు తరబడి ఆందోళన చేపట్టి 760 మంది రైతులు చనిపోయారన్నారు.వెనక్కు తగ్గిన ప్రభుత్వం దొడ్డిదారిన మళ్లీ రైతు వ్యతిరేకచట్టాలను తెచ్చేందుకు యత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యుత్ సంస్కరణల చట్టం తెచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటుందన్నారు.రైతులకు కనీసమద్దతు ధర చట్ట రూపంలో తేవడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు.రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు.9 ఏండ్ల కాలంలో ఒక్కరికి సొంతిండ్లు, ఇండ్లజాగా, దళితులకు మూడెకరాల భూపంపిణీ మాటే మార్చారన్నారు.పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్యం చెందారన్నారు.అంతకుముందు అమరుల చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.ప్రజాఉద్యమాల ద్వారానే అమరుల ఆశయాలు సాధిస్తామంటూ ప్రతిమబూనారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి,గ్రామశాఖ కార్యదర్శి చాడ నర్సింహ, రైతుసంఘం నాయకులు బొమ్మగాని శంకరయ్య,సత్తిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి,అశోక్, పర్సనబోయిన మల్లేష్,ముత్యాలు,పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల పట్టివేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల వ్యవసాయ అధికారిణి పద్మజ, ఎస్సై జి.వెంకట శ్రీనువాస్ ఆధ్వర్యంలో ఆదివారం నకిలీ విత్తనాలు పట్టుకున్నారు.వ్యవసాయ అధికారి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రెడ్డిగూడెం రైల్వే ట్రాక్ పక్కన గల మల్‌రెడ్డి పృథ్వీరెడ్డి యొక్క వ్యవసాయ భూమి వద్ద తనిఖీ చేయగా ఏ -1 మల్‌రెడ్డి పృథ్వీరెడ్డి, పోచమ్మవాడ ఆలేర్ వద్ద పర్యావరణానికి హాని కలిగించే 17 కిలోల హెచ్‌టీ, బీటీ -3 పత్తి విత్తనాలు తనిఖీలో పట్టుబడ్డాయి. విచారించగా అతను ఈ విత్తనాలను సత్తెనపల్లి టౌన్ నివాసి అయిన ఏ-2 పెరుమాళ్‌రావు వద్ద కొనుగోలు చేసి పంట వేయడానికి తన వద్ద నిలువ ఉంచుకున్నాడని తెలిపాడు. నిందితున్ని రిమాండ్ చేసి నల్గొండ జైలు కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వభూమిని కబ్జా చేస్తుతున్నా పట్టించుకోరా!

- కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే కాజేస్తున్న వైనం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే అక్రమ పద్ధతుల ద్వారా కాజేస్తున్నారని కాంగ్రెస్, బీఎస్పీలకు చెందిన కొంతమంది నాయకులు ఆరోపించారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కాపాడాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకుల కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. మండలంలోని సర్వేలు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెం.616 లో 0.16 ఎకరాలు,సర్వేనెం.620లో 1.20ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామ సర్పంచ్ కట్టెల భిక్షపతి,ఎంపీటీసీ ఈసం యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు నర్రి నరసింహ లు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.ఈ సర్వే నెంబర్లకు సంబంధించిన ప్రభుత్వ భూమిని పేదల ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలని కోరారు.పేదలకు పెంచాల్సిన ఈ భూమిని పేదలకు పంచకుండా ప్రజలు కల్పించిన పదవులను అడ్డుపెట్టుకొని కాజేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఈ భూమిని ఆనుకొని ఉన్న పక్క భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ భూమే కదా.. పక్కనే ఉంది కదా అనే దురాలోచనతో కబ్జా చేస్తున్నారని పేర్కొన్నారు.గతంలోగ్రామప్రజలు తిరగబడి ఇది ప్రజలకు చెందాల్సిన భూమి అని అడ్డుకోవడమే కాకుండా స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారన్నారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సర్వేయర్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి హద్దురాళ్లను పాతించారన్నారు.ప్రస్తుతం బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్,ఎంపీటీసీలు హద్దురాళ్లను తొలగించి అట్టి భూమిలో రోడ్లు వేయడం, కడీలను నాటడం వంటి అక్రమపద్ధతులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామస్తులు మరోసారి అడ్డుకోవడంతో పోలీసులతో భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.పోలీసులు సైతం ప్రభుత్వ భూమి అయితే సర్పంచ్‌కే సంబంధం ఉంటుంది..మీకేం సంబంధం అంటూ భూమి మీదికి పోతే కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్,ఎంపీటీసీల వల్ల ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి గ్రామంలో చెడు పేరు వచ్చే పరిస్థితి నెలకొందన్నారు.ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రభుత్వ భూమికి హద్దురాళ్లను పాతించి ప్రజల పక్షాన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్న బక్కులు, ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకరాజు లక్ష్మయ్య, అడ్వకేట్ ఎస్ఆర్ భిక్షపతి,సిద్ధగోని దయానంద్,కే.రామస్వామి,బీఎస్పీ నాయకులు వంగూరి శ్రీశైలం,ఈసం సోమేశ్వర్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఏపూరి సతీష్,సర్వేలు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కే షబ్బీర్,కత్తుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించిన తర్వాతే ఇండ్లను తొలగించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైల్వేగేట్ అండర్పాస్ రోడ్డు విస్తీర్ణ వెడల్పులో భాగంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులకు, తగిన విధంగా నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే ఇండ్లు తొలగించాలని అండర్‌పాస్‌లో ఇండ్లు కోల్పోతున్న బాధితుడు కోరారు.ఆదివారం ఆయన తన తండ్రి అబూబకర్ పేరు మీద ఉండగా ప్రభుత్వ అధికారులు రూ.18 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు అకౌంట్‌లో డబ్బులు జమ చేయలేదన్నారు.తనకు ఇండ్లు లేదని, కిరాయికి దొరుకుతలేవని, అధికారులేమో వెంటనే కూలగొడుదాం..ఇండ్లు ఖాళీ చేయమని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు.తన తండ్రికి మేము ఆరుగురు కుమారులమని దిక్కుతోచని స్థితిలో ఉన్నామన్నారు. గుండు శ్రీశైలం, గౌడ సంఘం మొరిగాడి శంకరయ్య, మొరిగాడి విద్యాసాగర్, పద్మశాలి సంఘం, మొహమ్మద్ వాయిద్‌ఖాన్, మహమ్మద్ అబీబాకర్, సయ్యద్ గోరీ, సీపీఐ(ఎం) కార్యాలయం, నీల గౌరమ్మ దేవాలయం, పడాల రవి, సత్తయ్య, బోలగాని శ్రీధర్ తదితర బాధితులు ఉన్నారన్నారు. కాగా వీరికి నష్టపరిహారం 78 లక్షలా 89 వేలా 759 రూపాయలు రావాల్సి ఉందన్నారు.వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే ఇండ్లను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గతేడాది 2022 డిసెంబర్ నెలలో బాధితులకు టోకెన్లు రెడీ చేశారన్నారు.ప్రభుత్వం నుండి డబ్బులు బాధితులకు అందకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

పూర్తిస్థాయిలో బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి-ఎంఏ. ఇక్బాల్

ఆలేర్ పట్టణంలోని రైల్వేగేట్ అండర్‌పాస్ రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో తగిన నష్టపరిహారం అందలేదు.ఇప్పటివరకు దాదాపు 12 మంది వరకు నష్టపరిహారం అందక, డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో బాధితులు అందరికీ పూర్తిస్థాయిలో డబ్బులు జమ చేస్తామని చెప్పి టోకెన్లు ఏర్పాటు చేశారు.ఖజానాలో డబ్బులు లేవని అధికారులు చెబుతున్నారు.పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించడంలో మాత్రం ప్రభుత్వం, సంబంధిత అధికారులు విఫలమయ్యారు.డబ్బులు వచ్చినప్పుడు తీసుకోవాలని, రాని బాధితులను అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. దాదాపు 79 లక్షల రూపాయలు బాధితులకు చెల్లించాలి.బాధితులను బెదిరింపులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోం.నష్టపరిహారం అందని బాధితులకు డబ్బులు చెల్లించాలి.ఆ తర్వాతనే ఇండ్లను తొలగించాలి.

ఆలేరు మార్కెట్ వైస్‌చైర్మన్‌గా పోరెడ్డి శ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్‌గా ఆలేరు పట్టణానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఆయన నియామకం పట్ల మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు ఎలుగల స్వామి, ప్రధాన కార్యదర్శి ఎలగల అంజయ్య, కోశాధికారి పత్తి రాములు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే గొంగిడి సునీతకు, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలమధ్యే ఉంటా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్ కోసం పనిచేయడమే తమ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు.ఆదివారం.పోచంపల్లి మున్సిపాలిటీపరిధిలో 1,2వ వార్డులో రేవలపల్లి ముక్తాపూర్ ఉదయం నుండి పర్యటిస్తూ వార్డు సీసీ రోడ్లు అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ పనులను పరిశీలించారు.ప్రజలతో ముఖాముఖి మాట్లాడి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా..? ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.వార్డులలో పరిశీలించి ఏవైతే పనులు పెండింగ్‌లో ఉన్నాయో వాటిని త్వరగా పూర్తి చేసేందుకే వార్డులలో తిరుగుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలోని పోచంపల్లి అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి ఎంతో అభివృద్ధి చేశామన్నారు.గతంలో జరగని అభివృద్ధి నేడు జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుర్కంటి జ్యోతి, కొంగరి కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు 2వ వార్డు సాయిగూడెం, వివిధ పార్టీల నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు.చేరిన వారిలో ఎండీ మక్బుల్, చింతకింది సత్యనారాయణ, జన్నె శ్రీశైలం, బీజనా ఆంజనేయులు, బీదని నర్సయ్య, మంగమ్మ దంపతులు, జన్నే నర్సయ్య,మైల లక్ష్మయ్య, బీజని లింగయ్య, ఎం డి. చోటేమియా, మహిళా సంఘాలవారు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాజ్, మండల అధ్యక్షులు కొంద్రాజు వెంకట్‌రాజు, పల్లపు ఉప్పలయ్య, కళకుంట్ల లోకేష్, కర్రెఅజయ్, పర్రె రమేష్, ఉట్కూరి సురేష్, కొంద్రాజు శివ, కాసుల భాస్కర్,ఎండి బాబా,నాగరాజు, సాయిగూడెం అధ్యక్షులు బీమగాని ప్రభు, టౌన్ ఉపాధ్యక్షులు నల్లమాస కృష్ణ, ఉదరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



డెస్క్‌బెంచీలు అందించిన స్ట్రీట్‌కాజ్ సంస్థ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం స్ట్రీట్‌కాజ్ సంస్థ ప్రతినిధులు సెంట్ ఆన్స్ కాలేజీ మెహిదీపట్నం, సీమర్ ఇంజనీరింగ్ కాలేజీ మేడ్చల్ వారు 60 డెస్క్ బెంచీలు, వెయ్యి లీటర్ల మంచినీటి ట్యాంక్ మొదలగు వస్తువులను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు రిషిక్ స్ఫూర్తి, శ్రావణి, రిషికేష్, సోహెల్, హిమజ లతోపాటు 15 మంది సభ్యులు అలాగే గ్రామ పెద్దలు పల్లె కృష్ణగౌడ్, పాఠశాల చైర్మెన్ శ్రీనివాస్‌నాయక్, తాడూరి రాజు, ఉపాధ్యాయులు శ్రీహరి అయ్యంగార్, సంధ్య, నియంత తదితరులు పాల్గొన్నారు.



ఫోర్ట్ క్లబ్ ఆఫ్ భువనగిరికి 11 అవార్డులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఫోర్ట్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో 2022-23లో చేసిన సేవా కార్యక్రమాలకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో జరిగిన అదుర్స్ అవార్డు నైట్ ఫంక్షన్‌లో 3150 గవర్నర్ తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి, చైర్మెన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ గడ్డంప్రకాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం 11 అవార్డులు అధ్యక్షులు మందడి వెంకటరెడ్డి, ఫోర్ట్ క్లబ్ సభ్యులు చిలుకూరు వెంకటరెడ్డి, సాబన్కార్ వెంకటేష్ , కీసరి ఉపేందరెడ్డి కలిసి అందుకున్నారు.11 అవార్డులు అవడం పట్ల భువనగిరి ఫోర్ట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



హెచ్ఆర్‌సీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా లింగయ్య

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది గొలనుకొండ లింగయ్యను హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్‌ఇండియా సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంస్థ జాతీయ నాయకులు ఆదివారం హైదరాబాదులో నియామకపత్రాన్ని అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం చేస్తూ తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు.మానవ హక్కులు ప్రజలకు తెలియజేసి చైతన్యపరుస్తానన్నారు.ప్రజలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తన నియమకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దళితుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దేశానికే ఆదర్శం అని,దళిత బంధు రెండో విడుద విడుదలను స్వాగతిస్తూ, మండల కేంద్రంలో ఆదివారం మున్సిపాలిటీ స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాధవ్, వినయ్, రాజు, టింకు, ప్రవీణ్‌కుమార్, తరుణ్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని మన్నేవారి పంపు గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంతో మహర్దశ పట్టిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం హయంలోని గ్రామాలు పట్టుగొమ్మలుగా మారాయని తెలిపారు. గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు గుజ్జ వెంకటేశం, పైళ్ల మల్లారెడ్డి, అంకర్ల మల్లేశం, బాలరాజు, పాండు, మెడబోయిన వెంకటేశం, రాగుల మల్లేశం, ఎమ్మెల్యే సమక్షంలో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గతంలో గ్రామంలో మృతి చెందిన 40 కుటుంబసభ్యులకు పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేల చొప్పున నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, ప్రధానకార్యదర్శి నీలా ఓంప్రకాష్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,



చందుపట్ల పీఏసీఎస్ మాజీ చైర్మెన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు జక్క రాఘవేందర్‌రెడ్డి, తాజ్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షుడు రాకల శ్రీనివాస్, సర్పంచ్ బోయిని పాండు, ఉపసర్పంచ్ యెంపల్ల భానుచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిర్లక్ష్యధోరణిలో ప్రభుత్వాలు, పాలకులు, యువత

నవతెలంగాణ-ఆలేరురూరల్

రాష్ట్రంలో, దేశంలోని ప్రభుత్వాలు పాలకులు యువత పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్ అన్నారు.ఆదివారం మండలంలోని మందనపల్లి గ్రామంలో మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.రాష్ట్రంలో, జిల్లాలో ఉన్న యువత ఐక్యతను ప్రదర్శించడం కోసం ఈనెల 30న బోనగిరి పట్టణంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం ఎనిమిదవ జిల్లా మహాసభలను జరుపుతున్నారని అందుకు యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండు నరేందర్‌బాబు, ప్రశాంత్, ప్రవీణ్, ఉదయ్, సంతోష్,మున్నా, ఉదయ్,అనిల్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల ఏర్పాటు దీక్షలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వలిగొండ మండలం నుంచి వేములకొండ నూతన మండలంగా ఏర్పాటు చేయుట కొరకు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన నిరసన దీక్షలు 338 రోజులు చేరుకున్నాయి.వేములకొండ మండల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ వేములకొండకు మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు, మౌలిక సదుపాయాలు కలిగి ఉన్నందున వేములకొండను మండలంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు ధర్నాను జయప్రదం చేయండి

ఆలేరుటౌన్ :9 ఏండ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం గుండాల మండలంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ మొరిగాడి రమేశ్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్ కోరారు.ఆదివారం ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం సర్వే నిర్వహించారు. ఆలేరు పట్టణంలో క్రాంతినగర్, అంబేద్కర్‌నగర్,కాటమయ్యబస్తీలో సర్వే నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడిచినప్పటికీ పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు.9 ఏండ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆశ చూపి పేదలను ఊరించినప్పటికీ ఇంకా అనేకమంది పేదలు ఇండ్లు లేకుండా అద్దె ఇండ్లలో నివాసముంటున్నారని తెలిపారు.ఒకే ఇంట్లో మూడు నుండి నాలుగు కుటుంబాల సభ్యులు జీవిస్తున్నారని తెలిపారు.వెంటనే ఇంటి స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలివ్వాలని, స్థలం లేని వారికి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఘనగాని మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాజేష్, కాసులనరేష్, బోనగిరిగణేష్,వడ్డేమాన్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటి స్థలాల కోసం ధర్నా

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 26న స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.భువనగిరి పట్టణంలో డబుల్ బెడ్ రూములను లబ్దిదారులకు కేటాయించి మూడు నెలలైనా నేటికీ సదుపాయాలు కల్పించలేదన్నారు.ప్రజలకు అందుబాటులోకి తేలేదని ఆవేదన వ్యక్తం చేశారు.57 ఏండ్లు ఉన్న వారికి పెన్షన్ ఇవ్వాలని, అర్హులందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు.గతంలో 107 సర్వే నెంబర్‌లో పట్టాలిచ్చిన లబ్దిదారులకు డబుల్‌బెడ్రూం ఇండ్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, బందెలఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, లక్ష్మయ్య, అర్జున్,యూసుబీ, జానిమియా పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కోర్కొప్పుల కిష్టయ్య నూతనంగా ఎన్నిక కావడంతో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకటపాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గాజులలావణ్య వెంకటేష్,సర్పంచ్ కోటగిరి జయమ్మ, మాజీ సర్పంచ్ గాజులనర్సయ్య, పాలసెంటర్ డైరెక్టర్ గంగరాజుల రామకృష్ణ,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాజులచంద్రయ్య,పాలసెంటర్ చైర్మెన్ కోటగిరి వెంకటేష్ , నాయకులు ఉపేందర్,శ్రీధర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణ పాల సంఘం నూతన అధ్యక్షునిగా సురేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీకృష్ణ పాలఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆలేరు లో అధ్యక్షులు మల్‌రెడ్డి సాంబిరెడ్డి అధ్యక్షతన పాల సంఘం సభ్యుల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పాల సంఘం అధ్యక్షులుగా దూడల సురేష్‌ను సభ్యులు ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా గాండ్ల రమేష్, ఎలుగల శివుడు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి, పాడి రైతుల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు మొరిగాడి అశోక్, జల్లినర్సింహులు, కోనాపురంసుధీర్, బర్ల సిద్ధిరాములు, పి.బలరాం, వస్పర్ శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



శంకర్‌ను పరామర్శించిన హైకోర్టు అడ్వకేట్ యుగంధర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల అక్రమ అరెస్టయి జైలు నుండి విడుదలైన జనం టీవీ శంకర్‌ను ఆదివారం ఆలేరు పట్టణంలో హైకోర్టు అడ్వకేట్ టీం రేవంత్ కన్వీనర్ పర్రెపాటి యుగంధర్ పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు ఎజాజ్, భాస్కర్ ,ప్రభు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని మండలంలోని కొలనుపాక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆలేరు ఎస్సై వెంకటశ్రీనుకు ఆదివారం ఫిర్యాదు చేశారు.అంతకుముందు కొలనుపాక గ్రామంలో ముదిరాజులు ర్యాలీ నిర్వహించారు.కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కొలను పాక ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అనారోగ్యంతో ఇటీవల మండల కేంద్రానికి చెందిన చెరుకుపల్లి ముత్యాలు మృతి చెందారు.అతని కుటుంబానికి ఆదివారం ఎల్‌డీఎఫ్ ఫౌండేషన్ చైర్మెన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసరి లవలేష్ బియ్యం పంపిణీ చేసి తన ఊదారవాదాన్ని చాటు కున్నారు.ఈ కార్యక్రమంలో నక్క సాయిలు,కుక్కల కిరణ్,నక్క పవన్,జనగాం సంజీవ, వడ్డేపల్లి పవన్,చెరుకుపల్లి శివ, సుక్క గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు

నవతెలంగాణ-భువనగిరి

ఆషాడ మాస బోనాలు కుమ్మరివాడ నుండి పోచమ్మ తల్లి ఆలయం వరకు వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు డప్పు వాయిదాలతో శివ శివసత్తులనృత్యలతో పోచమ్మ తల్లికి బోనాలు ఆదివారం సమర్పించారు.భువనగిరి కుమ్మరి సంఘం వారి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు తాడులు కిష్టయ్య మల్లేష్,బాల్ సత్తి, మడికొండ మల్లేశ్, మరికొండ బాలరాజు, చినిగిరి శ్రీనివాస్, బాలరాజు, మాజీ కౌన్సిలర్ తాడూరు భిక్షపతి, తాడు అనిత, నర్సింహకుమార్, లక్ష్మణ్, కృష్ణ, గణేషా,వెంకటేశ్, శ్రీనివాస్‌కుమార్, నర్సింహ, సత్తయ్య నర్సింహకుమార్, బాలరామ్, శ్రీను, బాలరాజు, సత్యనారాయణ ,శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.